నాలుగు పేజీలు అణా రెండు పైసలు

17.10.52

హైదరాబాదు 16—10—52 గురువారం

గోలకొండ దిన పత్రిక
చందా వివరములు
సంవత్సరం చందా రు. 30-0-0
మూడు మాసముల చందా రు. 15-8-0
మూడు మాసముల చందా రు. 8-0-0
విడి పత్రిక 0-1-4
మేనేజరు
గోలకొండ పత్రిక హైద్రాబాదు- (స)

గోలకొండ పత్రిక

101083

తెలంగాణములుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

రిజిస్టర్డు నెం. 45 స్థాపితము 1925 ★ సంపాదకుడు ఎ. నరోత్తమరెడ్డి ఎం. ఏ. ★ సంపుటము 5 సంచిక 231

కొలదిపరితులే యున్నవి
కొలుదార్లు చట్టప్రకారము తీసికొన వలసిన రసీదు పుస్తకములు.
కెల ఒక పుస్తకము (25 రసీదులు)
రూ. 1-0-0 మాత్రము-

పంచవర్ష ప్రణాళికాంతాల్ని మించి ఎట్టిఖర్చూ జరుగరాదు

అర్థిక మంత్రులసమావేశంలో నిర్ధారణ

కేంద్రం సహాయపడినా ప్రణాళికఅమలు దుస్సాధమేమోనని కొన్ని రాష్ట్రాల భీతి

న్యూఢిల్లీ, అక్టో 15

పంచవర్ష ప్రణాళిక అమలునకు వలసిన ఆర్థిక సహాయాన్ని గురించి, రాష్ట్రప్రభుత్వాల బడ్జెటు విధానాల్లో సవరణ సహకార సాధనావసరాన్ని గురించి, పన్నులు, బడ్జెటు వ్యవహారాలు అభివృద్ధి ప్రణాళికల ఆర్థిక సహాయ వ్యవహారాలు మున్నగునవి సక్రమంగా నడిచేందుకు ఇకనుండి ముందుగా ఆర్థిమంత్రుల సంప్రదింపులు జరుపాల్సిన అవసరాన్ని గురించి చర్చలుజరిగి నేడు ఆర్థికమంత్రుల సమావేశం ముగిసింది.

ప్రపంచమంతా మలాన్ దౌష్ట్యాన్ని విరసిస్తున్నది

కామన్వెల్తు పార్లమెంటు సంస్థ సభలకు వెళ్ళి వచ్చిన స్పీకర్ మావలంకర్ వివరణ

బొంబాయి, అక్టోబరు 15

"స్వయంగా ఒక్క దక్షిణాఫ్రికా తప్ప కామన్వెల్తులోని యే రాజ్యమూ కూడా డాక్టర్ మలాన్ జాతి విద్వేషవిధానాన్ని సమర్థించడంలేదు సరికదా కామన్వెల్తు రాజ్యాలు దక్షిణాఫ్రికాను యథేచ్ఛగా వదలదలచుకుంటే కూడా అనియోటీలు అట్టాంటి జరిగిన కామన్వెల్తు పార్లమెంటు అసోసియేషన్ సమావేశాలకు భారతప్రతినిధివర్గ నాయకుడుగా వెళ్లివచ్చిన భారత పార్లమెంటు స్పీకర్ శ్రీ జి. వి. మావలంకర్ తెలిపారు. ఆయన నేడే లండన్ నుండి విమానంలో ఇక్కడికివచ్చారు. దక్షిణాఫ్రికా ప్రతినిధులు తమ సమస్య ఆంతరిక సమస్యఅన్నారనీ అయినా కామన్ కొంతవరకూ అది ఆంతరిక సమస్యేఅయినా కామన్వెల్తు ప్రాథమికాంశాలకు విరుద్ధమైతే అది అంతరిక సమస్యకాదని జవాబిచ్చామనీ తెలిపారు. "కామన్వెల్తులో తెల్లజాతివారు మాత్రమే ఉన్నారు లేక మెజారిటీలు అంటే వివిధ జాతులున్నాయా? కామన్వెల్తు తెల్లజాతులకే అయితే ప్రపంచంలో స్థానం లేదు. కాక అన్నిజాతులవారూ అయితే మన విధానం సమంజసమైనది- భారతదేశంలో పార్శీలు, యూదులు నివసించడానికి ఎట్టి అభ్యంతరమూ లేదు. కాని మలాన్ విధానం ప్రపంచశాంతికి దోహదం కానేరదు" అని శ్రీ మావలంకర్ ప్రకటించారు

కేంద్ర ప్రభుత్వి కరపత్రం

మలాన్ విధానాన్ని గురించి కేంద్ర సమాచారశాఖ ప్రచురించిన కరపత్రంలో యిలాఉంది:

"ఈనాడు దక్షిణాఫ్రికాలో అమలుజరుగుతున్న విధానం యావత్తు మానవజాతికేకాదు దక్షిణాఫ్రికా యావత్తు మార్పులకు అభివృద్ధికి మార్గాలు బంధింపబడినట్టుగా కనిపిస్తుంది- ఈఉత్సవాన్నికివాణిజ్యమంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకారుడు అధ్యక్షత వహించి కాన్టీన్, క్లబ్ పాఠశాల, లైబ్రరీల్ని ఖైదీలకోసం ప్రారంభించారు- దీనికి హోంమంత్రి శ్రీ బిడూ, న్యాయశాఖామంత్రి శ్రీ చంద్రకి, మేయరు శ్రీ హనుమంతరావు ఖాజా బుద్దరు నవాజ్ అహ్మదు నవాజ్ ఖాంగు, ఖాన్ బహాదుర్ దోస్తు మహ్మద్ అలాయుద్దీన్, ఆరాధనము అయ్యంగారు తమామినాబాయ్ దాగే, ఎస్. ఎన్. రెడ్డి, కనకం లక్ష్మీబాయి, జానకిప్రసాద్ లు హాజరయ్యారు- ఖైదీలు ఇంగ్లీషు హిందీల్లో స్వాగత ఉపన్యాసాలిచ్చారు- వారు జైలు అధికారుల దయా ప్రవర్తనకు అభినందనలు తెలిపారు- తెలంగాణా ఖైదీలకు అన్నము, యితర ప్రాంతాల ఖైదీలకు గోధుమలు ఆహారంగా యివ్వబడుతున్నదనీ, మాంసం వారానికొకసారి యిస్తారని ఖైదీలు తెలిపారు- ఖైదీలు ఒకవార్షికపత్రికను కూడా నడుపుతున్నారు.

జైళ్ళ జి.జి. శ్రీ సి. జె. భావనానీ ఖైదీలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపడంలేదని తెలియజేయడానికి యీ ఖైదీల దినోత్సవం నిర్వహింపబడిందనీ ఖయిదీలు తమ సమస్యల్ని తెలుసుకొని పరిష్కరించడానికి ప్రభుత్వం సహాయపడుతున్నదనీ ప్రభుత్వం ప్రతీకార కాంక్షతో పనిచేయడం లేదనీ తన ఉపన్యాసంలో తెలిపారు. ఖయిదీల కోర్కెల్ని ప్రభుత్వం మన్నించగలదని ఆయన అన్నారు. చివరకు ఆయన ఖయిదీలకు ఒకనెల రెమిషన్ యీ సందర్భంలో ప్రకటించారు.

వివిధ ఆటలపోటీల్లో ఖయిదీలకు బహుమతులు అందజేస్తూ శ్రీ వినాయకరావు విద్యాలంకారు తానీఖయిదుకు రావడం యిదిమూడోసారిఅనీ మొదటిసారి లాయరుగా తనక్లయింట్లతో సంప్రతించడానికి, రెండోసారి తానే ఖయిదీగాను వచ్చాననీ అప్పటికీ యిప్పటికీ జైళ్ళనిర్వహణలో ఎన్నో మార్పులు తేబడ్డాయనే అన్నారు. ఇప్పుడు ఖయిదీలు కొన్నికుటీరపరిశ్రమల్లో నిపుణులై బయటికివచ్చినపిమ్మట బ్రతుకుతెరువుకు వినియోగించుకోగల పాఠశాలంపెట్టిందనీ యీ జైలు ఆటలటీం యితరప్రాంతజైళ్ళ ఆటలటీంతో పోటీలకు పంపబడవచ్చునని విద్యాలంకారు అన్నారు. ఖాజా బహాదుర్ అల్లాయుద్దీన్ ఖయిదీలకు చల్లని పానీయాలిప్పించి సన్మానం కీర్తనం ప్రకటించాడు.

పిమ్మట ఖయిదీలచే నాటకప్రదర్శనమునంగీతకచ్చేరి జరుపబడింది.

(ఎ-ఎన్-ఎస్)

క్షయవ్యాధినివారక కృషి

స్టేట్ ప్రభుత్వానికి ప్రపంచారోగ్య సంస్థవారి 4 లక్షల విరాళం

హయిద్రాబాద్, అక్టో 15

హయిద్రాబాద్ ప్రభుత్వం తామిచ్చే మొత్తాన్ని క్షయవ్యాధి నివారణకే ఉపయోగించడానికి సిద్ధపడేట్లయితే ప్రపంచారోగ్య సంస్థవారు హయిద్రాబాద్ ప్రభుత్వానికి మూడు సంవత్సరాలకు ద్రవ్యాన్ని విరాళంగా యివ్వగలరని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఈసూచనకు అటు ప్రపంచారోగ్య సంస్థ, ఇటు హయిద్రాబాద్ ప్రభుత్వమూ అంగీకరిస్తే ఎర్రగడ్డలోని క్షయ ఆసుపత్రిలో పని ప్రారంభించబడుతుంది. ప్రస్తుత ఎర్రగడ్డ క్షయ ఆసుపత్రి అభివృద్ధికితోడు శీఘ్రతరగతులు ప్రారంభింపబడడమూ క్షయ నివారణకు ఆధునిక పరికరాలను కొనడమూ జరుగగలదు. శిక్షణాలయ నిర్మాణానికి ఒకలక్ష వెచ్చించబడగలదు- హయిద్రాబాద్ క్షయవ్యాధి నివారణకు శిక్షణకేంద్రంగా తయారవుతుంది- (ఎ-ఎన్-ఎస్)

కాశ్మీర్‌కు ప్రత్యేక అర్హతలు దేనికి?

షేకబ్దుల్లా పరిపాలనను విమర్శిస్తూ ప్రేమనాథ డోగ్రా ప్రశ్న

హయిద్రాబాద్, అక్టో 15

కాశ్మీరుమీద ఎటి దండయాత్రి జరిగినా అది ఇండియామీద దండయాత్రగానే పరిగణించబడగలదన్న భారత ప్రధాని హెచ్చరికను హర్షిస్తూ నేటి హయిద్రాబాద్ పత్రికా విలేఖరుల గోష్ఠిలో అఖిల జమ్మూ కాశ్మీరు ప్రజాపరిషత్తు అధ్యక్షుడు ప్రేమనాథ్ డోగ్రా పరిషత్తు ప్రధాని నెహ్రూ విధానాన్ని పూర్తిగా బలపరుస్తుందన్నాడు. కాశ్మీరు సమస్యను యూనోకు తెచ్చినందుకు విమర్శిస్తూ ఆయన పూర్తి మిలటరీ సమస్య అయిన కాశ్మీరు సమస్య యూనో మూలాన ప్రధాన అంతర్జాతీయ రాజకీయసమస్యఅయి కూర్చుందన్నాడు ప్లెబిసైట్ అవసరమనీ కాశ్మీరుభారతదేశంలో చేరింది గనుక యితరరాష్ట్రాలలాగానే అదీ పరిగణించబడాలని శ్రీ డోగ్రా అభిప్రాయపడ్డాడు. ప్లెబిసైట్‌లో ఎవరెటు ఓటువేస్తారన్న ప్రశ్నకు శ్రీ డోగ్రా హిందువులు, లద్దాఖ్ ప్రజలు ఇండియాకు మద్దతు పలుకుతారనీ ముస్లిలు సాధారణంగా షేక్ బ్దుల్లా పక్షం పూనుతారనీ, షేక్ బ్దుల్లా అధికారంకోసం ఆరాయాటూ గోడ మీదపిల్లివాటాన ఉన్నాడనీ అన్నాడు. షేక్ బ్దుల్లా కమ్యూనిస్టు కాకపోయినా నేషనల్ కాన్ఫరెన్సులో కమ్యూనిస్టు శక్తులున్నాయనీ వేరే కమ్యూనిస్టుపార్టీకూడా కాశ్మీరులో ఉందనీఅంటూ ప్రేమనాథ్ డోగ్రా కాశ్మీరులోకి పాకిస్థాన్ గూఢచారులు జొరబడ పనిచేస్తున్నారని తెలిపాడు. షేకబ్దుల్లా ప్రభుత్వం పరిషత్తును రద్దుచేయిందలేక అణచడానికి ప్రయత్నిస్తున్నందుకు ఆతడు నిరసనను తెలిబుచ్చాడు.

శ్రీ డోగ్రా ఇంకా యిలా అన్నాడు:

"పరిషత్తు రాజాలు మహారాజాల పక్షం కాదు. కాని కాశ్మీరు విషయంలో చూపుతున్న ప్రత్యేకతకుగల కారణాన్ని పరిషత్తు ప్రశ్నిస్తున్నది. అన్నిచోట్లా శిక్షపడు కాశ్మీరులో మహారాజా తొలగింపు ఎందుకు జరగాలి? కాశ్మీరు నిర్నిబద్ధంగా వర్తించే కార్యక్రమాలు లేకుండా ఇండియాలో విలీనం కావాలని కాశ్మీరు అంతటా త్వరలో ప్రజాపరిషత్తు ఒక ఉద్యమాన్ని లేవదీయనున్నది. రాజ్యాంగపు 370 సెక్షన్ ప్రస్తుతం కాశ్మీరుకు ప్రత్యేకంగా వర్తిస్తుంది. అలాకాక కాశ్మీరు యితరపార్టు 'బి' రాష్ట్రాల వలె చూడబడాలి. అప్పుడే కాశ్మీరు పౌరులుకూడా భారతీయ పౌరులవుతారు. ఇండియా రిపబ్లిక్కులో కాశ్మీరు పరోరిపబ్లిక్‌గా వర్తించజాడడం రాజ్యాంగ ఉల్లంఘనకాక దేశ సమైక్యతకు భంగకారికూడాను."

శ్రీ ప్రేమనాథడోగ్రా నగరంలో ఒక బహిరంగసభలోకూడా ప్రసంగించాడు. ఆయన రేపు నాగపూరు వెళ్ళుతున్నాడు. (యు-పి-ఐ)

విద్యామంత్రి ఫూల్చంద్ గాంధీ

విద్యాశాఖామంత్రి శ్రీ ఫూల్చంద్ గాంధీ ఖమ్మంలో రెండు రోజుల పర్యటన చేయడానికి అక్టోబర్ 22వ తేదీన బయలు దేరుతాడు. మంత్రిగారు బాలికల పాఠశాల వార్షికోత్సవానికి కూడా హాజరు కాగలరు.

యుద్ధ విరమణ సంప్రదింపులు

తిరిగి ప్రారంభించబడాలని భారత ప్రతినిధివర్గ నాయకుని ప్రకటన

ప్యారిస్, అక్టోబర్ 15

పెకింగ్ కాంతిసభకు వెళ్ళిన భారత ప్రతినిధివర్గం పాకిస్థాన్ జాబితాలో యుద్ధవిరమణసంప్రదింపులు త్వరలో ప్రారంభింపబడేవిధంగాను, యుద్ధఖైదీల సమస్య త్వరితంగా పరిష్కారానికి వచ్చేలాను భారతప్రభుత్వం పాశ్చాత్య రాజ్యాలపై ఒత్తిడి చేయాలని ఓక కేబుల్‌ను పంపుటకు నిశ్చయించినదని ఈప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ కిట్లూ అన్నారు. యుద్ధవిరమణ సంప్రదింపులు విరమింపబడినట్లు డాక్టర్ కిట్లూ అంగీకరించలేదు.

దౌర్జన్యవాదుల అరెస్టు

మహబూబాబాద్, అక్టో 15

మూడేండ్లుగా అజ్ఞాతవాసంలో ఉంటున్న దౌర్జన్యవాది అప్పనబోయిన వెంకటు అనే జయ్యారం గ్రామవాసి యిటీవల అరెస్టు చేయబడినాడు.

ఆదిలాబాద్ జిల్లాలో చలసంచలనాన్ని కలిగిస్తున్న సమొట కొండయ్య అనే మరొక దౌర్జన్యవాది (మహబూబాబాద్ తాలూకావాసి) ఆదిలాబాద్ జిల్లా చెన్నూరులో అరెస్టు చేయబడినాడు- (ఎ.ఎన్.ఎస్)

సి. బి. ఐ ఉద్యోగుల బర్తరఫ్

యూనియన్ కార్యదర్శి ప్రకటన

హయిద్రాబాద్, అక్టో 15

డైరక్టర్లబోర్డును అవమానించి ఎదురు తిరిగారన్న ఆరోపణపై నేడు సి-బి-ఐ కార్పొరేషన్‌లోని క్లర్కులు ఓవర్‌సీర్లు మున్నగు 7 గురు ఉద్యోగులు డిస్మిస్ చేయబడినట్లు తెలుస్తున్నది. వీరు కనీసం మూడేళ్ళనుండి కార్పొరేషన్‌లో పనిచేస్తున్నారట. సి-బి-ఐ కార్పొరేషన్ ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి కె- బి- కిడ్బాల్ ఈ ఆరోపణను ఖండిస్తూ అసలు అధికారులను అవమానించేందుకు ఉద్యోగులకు అవకాశమేలేదనీ పైగా డైరక్టర్లే ఉద్యోగుల్ని అవమానించారనీ అంటున్నాడు.

ఏడాదికితం రెండు నెలల బకాయిపడ్డ జీతాల్ని యిచ్చివేయాలని ఉద్యోగులు మేనేజిమెంటుకు మెమోరాండం సమర్పిస్తే ఎట్టిచర్య తీసుకోబడలేదట. పిమ్మట యూనియన్ వారు లేబర్ కమీషనరువద్దకువెళ్ళారు. దీనికి సహించని మేనేజిమెంటుయిదే అవమానంగ్రహించి పరిగణించినట్లు తెలుస్తున్నది, ఈ కమీషన్ వద్దనుండి వచ్చే యిద్దరు సభ్యులు నిష్పక్షపాతులు సహాయపడగలరు. మిగిలిన కమిటీ సభ్యులుగా సహకార వ్యవహారాలు తెలిసిన సంస్థాన మానుషీ ఉంటారు, త్వరలోనే కమిటీ సభ్యుల పేర్లు వెల్లడింపబడగలవు.

(ఎ-ఎన్-ఎస్)

నిజాం కుటుంబీకులకు గ్రాంటు

హయిదరాబాద్, అక్టో 15

నిజాంకుటుంబ సభ్యులు (ముషీద్ జాదగాన్లు) కు హ్యాల్ప్ ఫిమ్మ గ్రాంటులను 1953 మార్చివరకు మరొకసారి విద్యాశాఖ పొడిగించినట్లు తెలుస్తున్నది- సంవత్సరానికి 26 వేల రూపాయలు 36 విద్యార్థుల మధ్య పంచటం జరుగుతుంది.

ఎ.ఎన్-ఎస్.

సహకారశాఖ అభివృద్ధి

9మందిగల కమిటీ ఏర్పాటుకు మంత్రి చౌహాన్ నిర్ణయం

హయిద్రాబాద్, అక్టోబరు 15

హయిద్రాబాద్ సహకార శాఖ ఎలా పనిచేస్తున్నదీ పరిశీలించి దాని అభివృద్ధికి అవసరానవద్దకుల అమలు విషయం సలహాలిచ్చేందుకు గ్రామపంచాయతీ శాఖామంత్రి శ్రీ దేవ్ సింగ్ చౌహాన్ 9మంది సభ్యులగల కమిటీని నియమించినట్లు తెలుస్తున్నది, ఈ కమిటీకి బయటి సంస్థల నుండి వచ్చే యిద్దరు సభ్యులు నిపుణులు సహాయపడగలరు. మిగిలిన కమిటీ సభ్యులుగా సహకార వ్యవహారాలు తెలిసిన సంస్థాన మానుషీ ఉంటారు, త్వరలోనే కమిటీ సభ్యుల పేర్లు వెల్లడింపబడగలవు.

(ఎ-ఎన్-ఎస్)

పాక్ పోలీసులచే కాందిశీకుల దోపిడి

కలకత్తా, అక్టోబర్ 15

తూర్పు పాకిస్థాన్ నుండి భారతదేశం చేరుకోడానికి భీతావహపూరితులైన కాందిశీకుల ప్రవాహం నిన్న సంతా పడిచిక్కుతూనేఉంది. గతరాత్రి 12 గంటల పిమ్మటనుండి పాస్ పోర్టు విధానం అమల్లోకి వచ్చినందున అంతకుముందే భారతదేశం చేరుకొనే ఆతురతతో కాందిశీకులు రైళ్ళలోను, కాలినడకను పేలాదిగా వచ్చివడ్డారు. నేటి మొట్టమొదటి ప్రయత్నాల్లో పాస్‌పోర్టు విధానం అంతతీవ్రంగా అమలు పరచబడలేదు.

గతరాత్రి 500 మంది కాందిశీకుల్ని తూర్పు పాకిస్థాన్‌లో పరిహద్దుకు మైలులోపల ఆపి, 6 గురు పోలీసులు వారివద్దగల ధనాన్ని, సామాన్లు, దేవతగడియారాల్ని, ఫౌంటెన్ పెన్నుల్ని యితర పాత్రల్ని సోదాపేరిట దోచుకున్నారు. అనేకమంది యీవిషయాన్ని గూర్చి భారత రాష్ట్రాధికారులతో చెప్పుకున్నారు. కొందరు కాందిశీకుల్ని ప్రశ్నించి వచ్చిన బెంగాల్ పునరావాసశాఖ డిప్యూటీ మంత్రి ప్రదేశ్ సేన్ కూడా యీవిషయాన్ని బలపరిచారు (యు.పి.ఐ)

స్టేట్‌కుకేంద్రంనుండి తగినంత బియ్యం సప్లయి

ప్రస్తుతపు రేషన్ ప్రమాణం తగ్గబోదని సప్లయిమంత్రి ప్రకటన

హయిద్రాబాద్, అక్టో 15

హయిద్రాబాద్ రాష్ట్రంలోని రేషన్ ప్రాంతాల్లో బియ్యంరేషన్ ప్రస్తుతంవలె 6 ఔన్సులు ఉంచడానికి తగినంత బియ్యం సప్లయిచేయడానికి కేంద్రం అంగీకరించినట్లు నేడు ఢిల్లీనుండి వచ్చిన సప్లయిమంత్రి శ్రీ చెన్నారెడ్డిగారు ప్రకటించారు. ఈ యేటికి కేటాయించబడిన 20 వేల టన్నుల బియ్యం సప్లయిలోనూ కేంద్రం యిప్పటికి 6 వేల టన్నులు యిచ్చింది. మిగిలిన 14 వేల టన్నుల బియ్యం డిశంబరులోగా యివ్వబడగలవు. వెంటనే 5 వేల టన్నుల బియ్యాన్ని హయిద్రాబాద్‌కు సప్లయి చేయాల్సిందిగా పథ్యప్రదేశ్ రాష్ట్రం ఆదేశించబడిందని శ్రీ చెన్నారెడ్డి తెలిపారు.

రాష్ట్రంలో ఆహార విధానాన్ని గురించి యితర ప్రధాన సప్లయి స్వరూపాలాన్ని గురించి కేంద్ర ఆహార మంత్రి రఫీఅహ్మద్ కిద్వాయితో చర్చించే నిమిత్తం ఢిల్లీలో 5 దినాలు గడిపి శ్రీ చెన్నారెడ్డి నేడు నగరానికి వచ్చారు.

వత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఆయన స్టేట్‌లో మైనరు ఇరిగేషన్ పనుల నిమిత్తం కేంద్రం 38 లక్షల రూపాయల్ని రాష్ట్ర ప్రభుత్వానికి యిచ్చిందనీ; చెరువుల మరమ్మతుద్వారా తమకెంత ధనం అవసరమో రాష్ట్ర ప్రభుత్వం తెల్పుకొనే సమయానికి అవసరమైనంత మొత్తం అందుబాటులోకి రాగలదనీ అన్నారు.

ఆయిల్ కేక్ ఎగుమతి విధానాన్ని గూర్చికూడా కేంద్రమంత్రితోచర్చించడం జరిగిందని ఒక్క పైదాబాదులో మాత్రం 50 వంతుల ఆయిల్ కేక్ ఎగుమతి అంగీకరించి మిగిలిన అన్ని రాష్ట్రాల్లో ఆయిల్ కేక్ ఎగుమతి కంట్రోల్‌ను కేంద్రం ఎత్తివేయ నిశ్చయించిందని శ్రీ చెన్నారెడ్డి అన్నారు- స్టేట్‌లో ఏటా లక్ష 75 వేల టన్నుల ఆయిల్ కేక్ ఉత్పత్తి అవుతున్నది.

ముమ్మరము ఆహార విధానంలో అనేకమార్పులు జరుగగలవనికూడా ఆయన తెలిపారు.

ఢిల్లీలో సప్లయిమంత్రి కేంద్ర వ్యవసాయమంత్రి పంజాబ్‌రావ్ దేశముఖ్, ఉత్పత్తిమంత్రి కె- సి- రెడ్డి, ప్లానింగ్ కమీషన్ సభ్యులు శ్రీరాజ బహద్దర్, శ్రీమతి దుర్గాబాయి గార్లను కలుసుకొని స్టేట్ ఆర్థికాభివృద్ధినిగురించి చర్చించారు.

(ఎ.ఎన్-ఎస్.)

కాశ్మీర్ సమస్యపై చర్చ

భద్రతా సంఘంచే గురువారం నాడు

కొత్తఢిల్లీ, అక్టోబర్ 14

కాశ్మీర్ సమస్యపై గ్రామోఫోన్ నివేదికను చర్చించడానికి భద్రతా సంఘం గురువారంనాడు సమావేశమవుతున్నది- గడచిన శుక్రవారం ఈ సమస్యపై కొంత చర్చించి, తిరిగి సమావేశాన్ని భద్రతా సంఘం వాయిదా వేసిన విషయాన్ని పత్రికాపాఠకులు ఎరుగుదురు. ఈ సమస్యపై భద్రతా సంఘం చర్చించేప్పుడు భారత దేశ ప్రధాన విజయలక్ష్మి పండిత్ రాజేశ్వర్ దయాల్ పాల్గొనగలరు. పాకిస్థాను జఫరుల్లాఖాన్ అహమద్ బాఖరీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ఖైదీలకు ఒకనెల శిక్షతగ్గింపు

ఖైదీల దినోత్సవ సందర్భంలో శ్రీ సి. జె. భావనానీ ప్రకటన

హయిద్రాబాద్, అక్టో 15

నేటిసాయంత్రం హయిద్రాబాద్ సెంట్రల్ జైలులో జరిగిన ఖైదీల దినోత్సవసందర్భంలో ఖైదులయిన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ సి. జె. భావనానీ స్టేట్‌లోని అందరుఖైదీలకు శిక్షాకాలం ఒకనెలకుతగ్గిస్తూ ప్రకటన కావించారు. ఈ రెమిషన్ ప్రస్తుతం 7సంవత్సరాల కలిగిన శిక్ష అనుభవిస్తున్న రజా రు నాయకుడు రజ్వీతో సహా స్టేట్‌లోగల 1200 మంది ఖైదీలకు (1100మందిఅని యు-పి-ఐ)వర్తిస్తుంది- ఈఉత్సవాన్నికివాణిజ్యమంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకారు అధ్యక్షత వహించి కాన్టీన్, క్లబ్ పాఠశాల, లైబ్రరీల్ని ఖైదీలకోసం ప్రారంభించారు- దీనికి హోంమంత్రి శ్రీ బిడూ, న్యాయశాఖామంత్రి శ్రీ చంద్రకి, మేయరు శ్రీ హనుమంతరావు ఖాజా బహద్దరు నవాజ్ అహ్మదు నవాజ్ ఖాంగు, ఖాన్ బహాదుర్ దోస్తు మహ్మద్ అలాయుద్దీన్, ఆరాధనము అయ్యంగారు తమామినాబాయ్ దాగే, ఎస్. ఎన్. రెడ్డి, కనకం లక్ష్మీబాయి, జానకిప్రసాద్ లు హాజరయ్యారు- ఖైదీలు ఇంగ్లీషు హిందీల్లో స్వాగత ఉపన్యాసాలిచ్చారు- వారు జైలు అధికారుల దయా ప్రవర్తనకు అభినందనలు తెలిపారు- తెలంగాణా ఖైదీలకు అన్నము, యితరప్రాంతాల ఖైదీలకు గోధుమలు ఆహారంగా యివ్వబడుతున్నదనీ, మాంసం వారానికొకసారి యిస్తారని ఖైదీలు తెలిపారు- ఖైదీలు ఒకవార్షికపత్రికను కూడా నడుపుతున్నారు.

జైళ్ళ జి.జి. శ్రీ సి. జె. భావనానీ ఖైదీలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపడంలేదని తెలియజేయడానికి యీ ఖైదీల దినోత్సవం నిర్వహింపబడిందనీ ఖయిదీలు తమ సమస్యల్ని తెలుసుకొని పరిష్కరించడానికి ప్రభుత్వం సహాయపడుతున్నదనీ ప్రభుత్వం ప్రతీకార కాంక్షతో పనిచేయడం లేదనీ తన ఉపన్యాసంలో తెలిపారు. ఖయిదీల కోర్కెల్ని ప్రభుత్వం మన్నించగలదని ఆయన అన్నారు. చివరకు ఆయన ఖయిదీలకు ఒకనెల రెమిషన్ యీ సందర్భంలో ప్రకటించారు.

(ఎ-ఎన్-ఎస్)

దీపావళికి చక్కని కానుక!

ఖారాలు - మిఠాయిలు

రుచికరమైన - సువాసనకలవి

అన్నిసైజుల పెట్టెలలో పేక్‌చేసి ఇవ్వబడును

పంజాబ్ నేషనల్ హోటల్ & స్టోర్స్

బోర్డింగ్ — లాడ్జింగ్

స్టేషన్‌రోడ్ సికింద్రాబాదు

ఆంధ్రరాష్ట్ర సాధనకు ఆమరణ దీక్ష

మద్రాసు, అక్టోబరు 14

ఆంధ్రరాష్ట్ర సాధనకై శ్రీ జరుగుల పుల్లారెడ్డి గారు అక్టోబరు 12వ తేదీనుండి మద్రాసు సెక్రటేరియట్ ఎదుట నిరశనదీక్ష ప్రారంభించారు.

ఈయన వయస్సు 50 రాయల సీమలోని ఆకుల నిరాహారదీక్షకూర్చొన్న చోట అమర్చబడ్డ అట్టపై ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా దీక్ష బూనినట్లు వ్రాయబడింది.

పాకిస్థాన్ జనసంఖ్య

ఇండియా కొన్న మొత్తం

కరాచీ, అక్టోబరు 13

గత బడ్జెట్ 9వ తేదీతో అంతమైన సంవత్సరంలో ఇండియా పాకిస్థాన్ నుండి 7 లక్షల 50 వేల మణుగుల జనపనారను కొన్నారని విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఈ కాలంలోగా 33 విదేశాలవారు పాకిస్థాన్ నుండి జనపనారను కొన్నారు. దక్షిణాఫ్రికా బ్రిటన్ 52 వేల టన్నులు 34 వేల టన్నులు కాగా ఆస్ట్రేలియా 55 వేల టన్నుల జనపనారను కొనింది. భారతదేశం బ్రిటన్ కు పాకిస్థాన్ మొత్తం 9 6270 టన్నుల జనపనారను విదేశాలకు విక్రయించినది.

(యు. పి. ఐ.)

ఆభరణం సప్లయి

కొత్తఢిల్లీ, అక్టోబరు 13

ఉస్మానుంచి ఆభరణ మాంగనీస్ అమెరికాకు దిగుమతి కావడం లేదు. కనుక అమెరికా తమకు కలనిన అభ్యర్థి కాన్ని, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలనుంచి తెప్పించుకొంటుంది. ఈవైపే దేశాలలో మాంగనీస్ ఎక్కువగా ఉత్పత్తి కావడానికి అమెరికా పాంకేతిక నిపుణులు సహాయపడుతున్నారని తెలుస్తున్నది. అమెరికా ఉక్కుపరిశ్రమకు కావలసిన అభ్యర్థి కాన్ని రష్యాక బదులుగా ఇండియా భద్రపరచి ఎక్కువగా సప్లయి చేస్తుందని అమెరికన్ స్టీల్ కంపెనీ నమ్మకంగా వున్నది.

హాలీవుడ్ చిత్ర నిర్మాణ పద్ధతులు :

భారతీ సినిమా రాయబార్గుల ప్రశంస

హాలీవుడ్, అక్టోబరు 15

అమెరికాలోని భారతీయ సినిమా రాయబారవర్గంవారికి ఇక్కడి యూనివర్సల్ ఇంటర్నేషనల్ స్టుడియోస్ వారు బుధవారంనాడు విందుచేశారు. చలనచిత్రాలను తయారు చేయడానికి సంబంధించిన వివిధ విషయాలను గురించి ఆ సందర్భంలో భారతీయ సినిమా రాయబార వర్గంవారు అక్కడివారితో సంప్రదింపులు జరిపారు.

ప్రముఖ అమెరికన్ తార అన్ షెరిడన్ మొదలైనవారు ఆ రాయబారవర్గం వారిని అభినందించారు. ఆ స్టుడియోస్ అధ్యక్షుడు విల్టన్ రాక్ మిల్ వారి గౌరవార్థం విందుచేశారు. ఇక్కడి నాటకాలు చేయడంలో భరించేశక్తిన్న వగలు మొదలయినవి చూచి భారతీయ రచయితలు ఆశ్చర్యపోయారు. వాటిలో కొన్నింటిని వారు కూడా కొన్నారు. విదేశీయులు వారి వారి దేశాలకు అస్టుడియోస్ లోని వివిధ భాగాలను సందర్శించారు. బుధవారం ఉదయం కాలిఫోర్నియా స్టేట్ డైరెక్టర్స్ గిల్డువారు భారతీయ సినిమా రాయబార వర్గంవారికి విందుచేశారు.

మా హైక్వాలిటీ సెరమిక్స్ జాడీలు, ఫ్లాట్ పాట్స్, వంటపాత్రలు, శానిటరీ వస్తువులకు హైదరాబాదు రాష్ట్రంలో వ్యాపారానికి దరఖాస్తులు కావలెను.

మెసెస్ ఇండియా సెరమిక్స్ లిమిటెడ్,
1/95, బ్రాడ్వే, సికింద్రాబాదు

గనోక్వెం
అన్నిరోగాలకు గంటలలో గుణము
ఈశ్వరీ ఫార్మసీ, రాజమండ్రి

గోలకొండ పత్రిక

సందన సం॥ఆశ్వయుజ బ॥ ౧౩ గురువారం

సాంఘిక సేవా బోర్డులు

హైదరాబాద్ ప్రభుత్వం రాష్ట్రపు అన్నిజిల్లాలలోను సాంఘిక సేవాబోర్డులు ఏర్పరచగలదని జిల్లా కలెక్టరు వారికి అధ్యక్షులుగాను, జిల్లా సాంఘికసేవా అధికారులు కార్యదర్శులుగాను పనిచేయగలరని ఇటీవల సాంఘిక సేవా మంత్రి శ్రీ శంకర్ దేవ్ ప్రకటించారు. పది నుండి పన్నెండు మంది సభ్యులతో ఏర్పరచబడే ఈ బోర్డులలో అనధికారులే ఎక్కువమంది ఉండగలరని, ఇవి వెనుకబడిన తరగతులవారి సమస్యలు, భూ గృహ వసతుల కల్పించడం మున్నగు విషయాల పరిశీలించి ప్రభుత్వానికి సిఫారసు చేయగలవని తెలుపబడుతున్నది. సాంఘికసేవా మంత్రి యొక్క ఈసంకల్పం బాగానేవున్నది; కాని అంతమాత్రాననే సాంఘిక అసమానత్వాలు దూరమయి వెనుకబడిన తరగతుల సంక్షేమము సాధ్యమవగలదని భావించడానికి వీలులేదు. వీరి పథకాన్ని సరియైన విధంగా ఆచరణలోనికి తేవలెను. అప్పుడే సత్ఫలితాలను ఆశించడానికి వీలుండగలదు. జిల్లా కలెక్టర్లు సాంఘికసేవా అధికారులు, బోర్డు అధికార సభ్యులు చేసే కృషి, వెనుకబడిన తరగతులవారి సమస్యలపట్ల కనబరచే ఆసక్తి, ఆ తరగతుల సంక్షేమానికి సమాజంలో వారికి లభించవలసిన సరియగు స్థానాన్ని ఇప్పించడానికి తోడ్పడగలవు.

భారత రాజ్యాంగం అంటరానితనాన్ని ఏనాడో నిషేధించినది. హైదరాబాదు ప్రభుత్వం కూడా అస్పృశ్యతా నివారణకై గడచిన మూడు సంవత్సరాల నుండి కృషి చేస్తున్నది. కేంద్ర రాష్ట్రీయ ప్రభుత్వాలు వెనుకబడిన తరగతుల వారి అభివృద్ధికి సాంఘిక అసమానత్వాన్ని నిర్మూలించడానికి శాసనరీత్యా ఎట్టి చర్యలను తీసుకొన సమకట్టినా ఇంకా ఆశించదగిన ఫలితాలు కలుగలేదు; వీరి ఆర్థిక పరిస్థితి తగిన విధంగా అభివృద్ధి చెందలేదు.

సాంఘికసేవా మంత్రి యొక్క ఉద్దేశం బాగానే ఉన్నది; దీనిని మేము శంకించడంలేదు. సాంఘికసేవా బోర్డులకు అనధికార సభ్యులను నామినేట్ చేయడంలోను అవి సక్రమంగా పని చేయడంలోను అత్యంత శ్రద్ధను కనబరచవలెను. పట్టణాలలో కన్నా గ్రామీణ ప్రాంతాలలో ఈ బోర్డు కార్యకర్తలు చేయవలసిన పని అధికంగా గలదు. సమాజాభివృద్ధి కార్యక్రమాలలో ప్రధానపాత్ర వహించడానికి యువకులు ముందుకు వచ్చి సాంఘిక అసమానత్వాల దూరం చేయడానికి, వెనుకబడిన తరగతుల ఆర్థిక స్థితిగతులు బాగుపరచడానికి పూనుకోవలెను. నేడు నల్లగొండ జిల్లాలో సాంఘిక సేవా మంత్రిచే ప్రారంభోత్సవం చేయబడే తొలి సాంఘిక సేవా బోర్డు మిగతా జిల్లాలలో ఏర్పరచబడే వాటికి ఆదర్శప్రాయంగా ఉండేలా క్రియాత్మకంగా పని చేయవలెనని మా సూచన.

ఆర్థిక మంత్రుల సమావేశం

మన దేశంలోని వివిధ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ ఆహ్వానంపై న్యూఢిల్లీలో మంగళవారం నుండి సమావేశమవుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ఇటువంటి సమావేశం జరగడం ఇది రెండవసారి. మొదటి సమావేశం 1948లో జరిగినది.

ఇండియా చట్టం 1935, ప్రకారం రాష్ట్రాలకు ప్రత్యేకంగా స్వపరిపాలనాధికారాలు లభించినవి. మన ప్రస్తుత రాజ్యాంగంలో రాష్ట్రాల స్వపరిపాలనాధికారాలు తగ్గించబడక పోయినప్పటికీ కేంద్రానికికూడా దేశమంతటా విస్తృతమైన అధికారాలు కలవు. కాగా దేశమంతటా శాంతిభద్రతల కాపాడుతూ, దేశంలోని ప్రతిభాగం సమానంగా ఆర్థికంగా, సాంఘికంగా అభివృద్ధి జెందేటట్లు చూడవలసిన బాధ్యత కేంద్రానికి ఉన్నది. దీనితోపాటు తమ రాష్ట్రపు ఆర్థిక వ్యవహారాలు శాస్త్రీయంగానూ, ప్రజోపయోగకరంగానూ నిర్వహింపబడేటట్లు చూచుకోవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై కలదు. కాని బాధ్యతానిర్వహణలో రాష్ట్ర నాయకులు చూపే ఆత్యధిక ఉత్సాహం వలన రాష్ట్రేతర ప్రజలకు కొన్ని యిబ్బందులు ఒక్కొక్కసారి యేర్పడటమే కాక, తమ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకై రాష్ట్ర ప్రజలను అపరిమితమైన పన్ను భారాలకు గురిచేయడంకూడా జరుగుతూ వున్నది. నేడు బొంబాయి, మద్రాసు రాష్ట్రాలలో నిత్యజీవితంలో అవసరమైన ప్రతి వస్తువుపైనను ఏదో ఒక రూపంలో, ఏదో ఒక పన్ను విధింపబడుతూ వున్నది. అంతేగాక ఒక రాష్ట్రంలో పన్ను విధింపబడిన వస్తువుపై మరొకరాష్ట్రంలో పన్ను విధింపబడుతున్న సంఘటనలుకూడా ఉన్నాయి.

నేటి కేంద్రప్రభుత్వ రాబడి, అవిభాజ్య భారత ప్రభుత్వానికంటే ఎన్నోరెట్లు అధికంగా వున్నది. ఎగుమతి దిగుమతి, ఆదాయం మొదలైన పన్నులద్వారా ఈ రాబడి మించినది. కాగా రాష్ట్రాలకు పూర్వంకన్నా అధికభాగం ఈ ఆదాయం నుండి కేటాయించబడటం అవసరం. రాష్ట్ర ప్రభుత్వాలకు గ్రాంటులు, సహాయాలు కేంద్రప్రభుత్వం ప్రతి సంవత్సరం ఇస్తున్నమాటనిజమే కాని ఈ సహాయాలూ, గ్రాంటులకు క్రమబద్ధమైన విధానం ఏర్పరచవలసివున్నది. ఏ రాష్ట్రప్రభుత్వం తన తక్షణ వసర స్థితిని ఎంత చెప్పుకోగల్గితే, ఆ రాష్ట్రానికి అంత ఎక్కువ సహాయం దొరకడం నేడు పరిపాటి అయినది.

ఈ ఆదాయ తేవకలు, ఇటు రాష్ట్రాలలోనూ అటు కేంద్రంలోనూ దూరం కావాలంటే, అన్నిప్రభుత్వాల ఆర్థిక విధానాలు, పన్ను విధానాలు కొంతవరకైనా ఏకరూపం దాల్చడం అవసరం. మన పంచవర్ష ప్రణాళిక కూడా వేర్వేరు రాష్ట్రాల దృష్టితో కాక, మొత్తము దేశాన్ని ముందుపెట్టుకొని రచింపబడినది. ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా తన భాగపు ప్రణాళికను విజయవంతంగా అమలుజరిపినట్లయితే, ఆ రాష్ట్రానికేకాక మొత్తం దేశానికి సేవచేసినట్లవుతుంది. కాగా ప్రతి రాష్ట్రం పన్నులు విధించేటప్పుడు, కేంద్రాన్నుంచి సహాయాన్ని కోరేటప్పుడు, పర రాష్ట్రంలోని ప్రజలు పరిశ్రమలు ఉత్పత్తిదారులపై అనవసర భారం పడకుండా చూడవలసి వుండగలదు.

ఢిల్లీలో జరుగుతున్న ఆర్థిక మంత్రుల సమావేశ చర్చనీయాంశాలలో ఈ విషయాలన్నీ వున్నాయి. వారి రెండు రోజుల చర్చలలో పై సమస్యలకు సరియైన పరిష్కారాలు లభించగలవని ఆశిద్దాము.

ఆంధ్రరాష్ట్ర సత్యాగ్రహం

భీమవరం, అక్టోబరు 15

9వ తేదీన రైల్వేస్టేషన్ లో సత్యాగ్రహం చేసినవారు, కయ్యూర్ అతీఖ్ గార్లు 2 గోరుంట్ల రామప్పకు గుర్రం వెంకటకృష్ణం 4 కంగాలపుడి రాజు 5 నాగబత్తుల వీరస్వామిగార్లు కర్నూలు ఎదుట సత్యాగ్రహం చేసినారు తణుకు వెంకట సీతారామరావు 2 నిడదవోలు శ్రీ పరమాద్ 3 పెనుగొండ వెంకయ్య 4 పేర్లవెంకటేశ్వర్లు 5 గరికముక్కల ఇబ్రహీంగార్లు పోలీసులు సత్యాగ్రహులను కొట్టేశారని పోలీసువ్యవస్థల బలమైన దెబ్బలుతగిలినవి.

11 వ తేదీన డిప్యూటీ కలెక్టరు కోర్టుముద్ద, మునసబుకోర్టుముద్ద, మొబస్లీటు కోర్టు ముద్ద సత్యాగ్రహం చేసినవారు 13 మంది.

1 కయ్యూర్ అతీఖ్ 2 సంగాబత్తుల వీరాస్వాములు 3 నాగబత్తుల వీరాస్వాము 4 పెనుగొండ వెంకయ్య 5 నిడదవోలు శ్రీపరమాద్ 6 వాడపల్లి సూర్యనారాయణగారు 7 పేర్ల వెంకటేశ్వర్లు 8 గరికపాడు వెంకటేశ్వరావు 9 గోగుంట్ల రామప్ప 10 శెనుమాబ్బారావు 11 గరికముక్కల ఇబ్రహీంగార్లు.

వీరందరూ పైమూడుకోర్టుల ముద్దకు సత్యాగ్రహంచేస్తూ లోపలికి పోవడానికి ప్రయత్నించగా పోలీసువర్యుల బలప్రయోగానికి దెబ్బలు బాగాతగిలినవి. వీరి కాళ్ళకులుకూడా చిరిగిపోయినవి.

శ్రీయుత కొక్కిరిపాడు సూర్యనారాయణగారు తపస్సు చేయడమేగాక వారిస్థానే శ్రీరొంగలి బైరాగిగారు తపస్సుకూర్చొనిరి. మొదటివారు. పూనాలోదాలు జిల్లావారు ఏరుభయులు చాలాకాలంనుండి ఆంధ్రరాష్ట్ర సత్యాగ్రహములో పాల్గొనుచున్నారు. అనేకపర్యాయములు ఖైదుకు పోయినారు.

పండిట్ నరేంద్రజీ

ఆర్య ప్రతినిధి సభ అధ్యక్షుడు పండిట్ నరేంద్రజీ ఒకవారంరోజులు ఆంధ్ర ప్రాంతాలలో పర్యటించి హైదరాబాదు తిరిగివచ్చారు. ఇప్పుడు అస్వస్థతగా ఉన్నారు.

(ఎ. ఎన్. ఎస్.)

కవిత్వం మానవ నాగరికతకు స్వచ్ఛమైన ప్రతిబింబం

ఇబ్రహీంపట్నం సాహిత్య సభలో శ్రీ దాశరథి ఉద్ఘాటన

ఇబ్రహీంపట్నం, అక్టోబరు 14

నిన్న సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక మాధ్యమిక పాఠశాల ఆవరణంలో ఈ సాహిత్యసభ జరిగింది. సభకు వయోవృద్ధుడు జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ బాలచంద్ర శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఇబ్రహీంపట్నం తహసీల్దారు శ్రీధరరావు కాటేగార్ తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జానకీరామారావు ముస్తాబుముఖులు సభకు విచ్చేసిన భాషలు, విద్యార్థులు అధికసంఖ్యలో హాజరైనారు. వారశాల ఆంధ్ర పండితులు శ్రీ ఆర్. గోపాలరావు శ్రీ దాశరథికి స్వాగతపలికి పరిచయిస్తూ గతపక్షం రోజుల్లో తెలంగాణ సాహితీ లోకం మూకీభవించి పుడక శ్రీ దాశరథి తన కవితలలో నిద్రిత జన పండితోహానికి కవితాస్వాదం వినిపించి మేల్కొలిపినారు" అన్నారు. తరువాత సభాధ్యక్షులు దాశరథిగారిని పరిచయంచేస్తూ "గత ఒకటిన్నర శతాబ్దంలో తెలంగాణలో జరిగినవి రెండే రెండు ఘటనలు. ఒకటి:- శ్రీ దాశరథి మహాకవి గారుపొందడం, రెండు పోలీసుచర్యజరగడం ఈ రెండు ఘటనల వలన తర తరాలుగా వెనుక పడియున్న తెలంగాణభూమి ఇటు సాహితీ రంగంలోనూ అటు రాజకీయరంగంలోనూ ఒక్క పెట్టున ముందజవేసింది" అన్నారు.

శ్రీ దాశరథి "సైన్సు-కవిత్వం" అను విషయంపై మాట్లాడుతూ "భూగోళం ఉద్భవించడం ఒక విచిత్రమైన సంఘటన. ఆ తరువాతి కవి ఉద్భవించడం మరొక విచిత్రమైన ఘటన. భూగోళంలో ప్రాణి కోటి అందులో మానవకోటి పున్నన్నాళ్ళే దీనికి శోభ. ప్రాణికోటి నశించిపోయినా, భూగోళం కూడా నిష్ప్రాణమై పోతుంది. మానవ నాగరికత అభివృద్ధి చెందడానికి నిదర్శనం వ్రాయగలిగిన కవితత్వం. ప్రతి యుగంలోనూ ఇత్వాసుల నాగరికతకు శ్రీ రామచంద్ర మూర్తి పాలనలోని ప్రజాస్వాస్థ్యం వాల్మీకి మహాకవి రామాయణం మూలనే అచ్చచరిత్రలో మనవారు ఘట్టాలు మిగిలినవి. ఆనాడు రాముడు వానరసైన్య కోవడమూ, దానిలో నుండి వెలువడిన వాడి బాణములకన్న రామాయణంలోని ప్రతి శ్లోకం లక్ష రెట్లువెలువైనది అట్లాగే ద్వాపరంలో వ్యాసునిభారతం కూడా. నాకు శాస్త్రమంటే యెంతోయిష్టం నాకన్న భౌతికవాది వాస్తవిక వాదియైన కవి మరొకడు లేడనవచ్చును నాకు ఆధ్యాత్మికతత్వం అంటే మక్కువ గిట్టదు. నేను మానవుణ్ణి మానవుణ్ణిగా చూడవలుస్తాను. ప్రేమమయ హృదయంగల మానవుడు దేవతకంటేబాడు- మానవ హృదయంలో కవిత ప్రేమ భావాన్ని లేగిస్తుంది కనుక కవిత ద్వారా మానవుడు దేవతగాకూడా అభివృద్ధిచెందవచ్చును. కాని ఈనాటి శాస్త్రజ్ఞులు తమ మేధా సంపత్తినీ, శాస్త్రాన్నీ యుద్ధాయుధాల సృష్టికై వినియోగించి మానవుణ్ణి రాక్షసునిగా మారుస్తున్నారు. శాస్త్రం ప్రజాకల్యాణానికి ఉపయోగపడితే మంచిదే కాని అది ప్రళయనాశనానికి వినియోగపడితే ఎదిరించడం అవసరం. శాస్త్రజ్ఞులకు కవిత్వంలోని గొప్పదనం తెలియకపోవడం వలన పొరబడుతున్నారు. ప్రతి శాస్త్రజ్ఞుడూ కవిత్వాన్ని చదివి చూడడం తనవిధిగా పెట్టుకుంటే అతనిమనస్సు మారడానికి ఎన్నడూ వాస్తుకోదు- ఈ శాస్త్రం మానవుణ్ణి రాక్షసునిగా మారుస్తుంటే కవిత్వం మానవుణ్ణి దేవతగా మలుస్తున్నది. అను బాంబు రాక్షసత్వానికి ప్రతిరూపంకాగా కవిత్వం మానవ నాగరికతకు స్వచ్ఛమైన ప్రతిబింబంగానిలుస్తున్నది" అన్నారు.

తరువాత కొన్ని భాగములు వినిపించారు. సభ్యులుకోరగా నిజాం బాబు జైలుపుస్తకం పద్యాలు, శిల్పిపద్యాలు, వృద్ధాశ్రమం మొదలయినవి చదివి వినిపించారు. శ్రీ దాశరథి, కొందరు సభ్యులు తృతీయ సంగ్రామమునుగూర్చి, మరికొన్ని విషయాలను గూర్చి ప్రశ్నించగా దాశరథి తగు సమాధానాలు యిచ్చారు. "పదవం. శాస్త్రికా కవిత్వం లాగ అవా!" అని ఒకరు ప్రశ్నించగా "కాదంబరీ శాస్త్రాలను ఉదాహరణగా చూపి కవిత్వంకేవు పద్యరచనకేవు కొందరు స్వాతంత్ర పద్యాలవంటివి వానినుదాహరిస్తారేకాని వాటికి సమాధానం చెబుతూ, గాంధీజీ శాస్త్రాధ్యయనంలో పెరుగుతూ మనం ఆయన దేనికోసం పాటుపడ్డాడో అవి అన్నీ మరచిపోయాం అన్నారు శ్రీ అన్నారావుగారు. జీవితంలోని అన్నిరంగాలలో కొంచెపుబుద్ధి, లోభిత్వం, స్వార్థం, అలవరచుకొని అబద్ధాలు ఆడేశాం కాయినాము. మనం ఎంతకిందికి దిగజారిపోయినామంటే, గాంధీజీ జయంతి చేసే అర్హతకూడా లేకుండా అయిపోయాము-

మన్నవనవతాలలో కోడి కోళ్ళకు ప్రస్తావిస్తూ, ఇళ్ళలో నీటిపరీక్షణ ప్రక్రియను పుస్తకాలద్వారా చేయడానికి తగు సంబంధించిన అవకాశం కల్పించబడి వున్నారు. కొద్దిరోజుల్లో ఇక్కడ పొరులు ఎన్నో కొన్ని పరిశీలనలకు రూ. 2,0,000 ల మిగులుతో ఒక సిలికోసిస్ ప్రవేధి నం చేయబడుతుందన్నారు. మంత్రిగారు ఇక్కడ వారిజన సన్నలు ఇందర్భించారు. కల్లుహాస్టలుకు కావలసిన స్థలాన్ని సరియైనతరకు ఇవ్వవలసిందని అసిస్టెంటు కలక్టరుకు ఆదేశించారు.

శ్రీ అన్నారావుగారు, పర్తకుంఠం, ఆంధ్ర కాలిజ పాఠశాలను సందర్శించారు. పాఠశాల కమిటీ తరపున సమర్పించిన మన్నవనవక్రాకి సమాధానం చెబుతూ, ఛలక్కిగా దున్నేవానికి భూమి అయితే, గీసేవాడికేచెట్టు అయితే, ఇల్లు కూడా ఇట్లోవుండే ఇల్లాలికే చెందాలన్నారు. పెద్దచదువులు స్త్రీలకువిలాసం కొరకుగాక విజ్ఞానానికి అవసరమని అన్నారు. కొందరుంది దాతృత్వం, ఉత్సాహంకల నిస్వార్థ కార్యకర్తలు పూనుకుంటేకొద్దిరోజుల్లో ఇక్కడంలో ఒక కాలేజీ ఏర్పాటు కాగలదని మంత్రిగారు ఆశించారు.

లా కళాశాల స్థానాన్ని మార్చాలని అభ్యర్థన

హైదరాబాద్, అక్టోబరు 13

లా కళాశాల విద్యార్థి ప్రతినిధులు కొందరు నిన్న వైస్ చాంచలర్ను కలుసుకొని లా విద్యార్థుల యిబ్బందులను వివరించారు. లా కళాశాలను నగరంలోని కేంద్రప్రదేశానికి మార్చి, అన్ని మూలలనుండి ఈ కళాశాలకు హాజరయే విద్యార్థులకు వీలుకలిగేటట్లు చేయడం అవశ్యకతపై వైస్ చాంచలర్ కు వారు వివరించారు.

(యు. పి. ఐ.)

"కాదంబరీ శాస్త్రాలను ఉదాహరణగా చూపి కవిత్వంకేవు పద్యరచనకేవు కొందరు స్వాతంత్ర పద్యాలవంటివి వానినుదాహరిస్తారేకాని వాటికి సమాధానం చెబుతూ, ఛలక్కిగా దున్నేవానికి భూమి అయితే, గీసేవాడికేచెట్టు అయితే, ఇల్లు కూడా ఇట్లోవుండే ఇల్లాలికే చెందాలన్నారు. పెద్దచదువులు స్త్రీలకువిలాసం కొరకుగాక విజ్ఞానానికి అవసరమని అన్నారు. కొందరుంది దాతృత్వం, ఉత్సాహంకల నిస్వార్థ కార్యకర్తలు పూనుకుంటేకొద్దిరోజుల్లో ఇక్కడంలో ఒక కాలేజీ ఏర్పాటు కాగలదని మంత్రిగారు ఆశించారు.

కొత్త, పరికొత్త నక్షత్రాలు

ప్రఖ్యాత సోవియట్ నక్షత్ర శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ బోరిస్ సొకొలొవ్‌స్కోవ్ వెలియుమిలోవ్ "కొత్త పరికొత్త నక్షత్రాలు" అనే విషయంమీద ఒక వ్యాసమిచ్చేడు.

సోవియట్ నక్షత్ర శాస్త్రజ్ఞులు "కొత్త, పరికొత్త" నక్షత్రాల గురించి చాలా పరిశోధనలు చేసి, అవి కనబడడానికుండల కారణాలను విశదపరచారు. ఆయన అన్నారు.

నక్షత్రాల భౌతిక స్వభావం ఎల్లప్పుడూ మారుతూ వుంటుందని పరిశోధనలవల్ల తెలుస్తుంది. తక్కువ కాంతిగలిగి, చాలదూరం కంటికి కనబడని అనేకనక్షత్రాలు కొన్ని దశలలో తమ పరిస్థితినిబట్టి కాంతివంతమై తెలుగులోకానికి "కొత్త" నక్షత్రాలంటారు. ఈనక్షత్రాలు ప్రేలిపోవడం అని శాస్త్రీయంగా కొన్ని లక్షల రెట్లు ఉబ్బి ఎక్కువ వేడిగలవి విడిచిపెట్టి తరవాత కళావంతం తమ యథాస్థితికి వెళ్తాయి ఈమధ్యనే తజికిస్థాన్‌లోని స్టాలినాబాద్ నక్షత్రాల శాస్త్రజ్ఞులు అటువంటి ఒక "కొత్త" నక్షత్రం పేలడాన్ని గమనించి, దానిలో జరిగే భౌతిక మార్పుల ఫొటో తీశారు.

సోవియట్ శాస్త్రజ్ఞులు కనిపెట్టిన "పరికొత్త" నక్షత్రాలు పేలడం యింకా చిత్రంగావుంటుంది. ఈనక్షత్రాలు కాంతిని విరజిమ్ముతాయని సోవియట్ శాస్త్రజ్ఞులు రూఢిచేశారు; కాని వీటిని నేడు రేడియో స్టార్స్ అంటారు. "కొత్త పరికొత్త" నక్షత్రాలు పేలినప్పుడు అవి విడిచిపెట్టే గేస్ పొందే మార్పును శాస్త్రజ్ఞులు కనిపెట్టేరు. ఆకాశంలో యీ గేస్ (వాయువు) మెల్లిమెల్లిగా నక్షత్రాలుగా ఘనీభవించడం ఊడిమీషియా వాలిల్ ఫెవెంకోవ్ ఒక శక్తివంతమైన టెలిస్కోప్ సహాయంతో గమనించేడు. (టాస్)

చెరుకు పిప్పినుంచి న్యూస్ ప్రింట్ తయారు చేయడానికి క్రొత్త పద్ధతి

వాషింగ్టన్, అక్టోబరు 15

చెరకుగడ నుండి రసం తీసిన తరువాత మిగిలే పిప్పితో న్యూస్‌ప్రింటు వివిధ పదార్థాలు చేసి పరిశోధనల ఫలితంగా సృష్టింపబడుతుంది. ఈ విషయంలో కొన్ని సంవత్సరాలనుండి పరిశోధనలు జరుగుతున్నాయి. అయితే ఈ విధంగా న్యూస్ ప్రింటు పుష్కలంగా తక్కువ ఖరీదుకు తయారు చేసే విషయం ఇంతవరకూ నిశ్చయస్థితిలో వున్నది.

ఈ విధంగా తయారయిన కాగితాలను అమెరికా సంయుక్త రాష్ట్రాలకు ఉపయోగించి చూడగా చాలా సంతృప్తి కలిగించిన అమెరికా వాణిజ్య శాఖామంత్రి చార్లెస్ సాయర్ ఇప్పుడు ప్రకటిస్తున్నాడు. అమెరికా నేవల్ బ్యూరో ఆఫ్ స్టాండర్డ్సు సంస్థవారు ఆ పరిశోధనలు చేశారు.

అమెరికా వార్తాపత్రికలకు చాలినంత న్యూస్ ప్రింట్ లభించడంలేదు. అమెరికా ప్రజా ప్రతినిధుల సభకు చెందిన ఒక సంఘం ఆ విషయమై పరిశీలిస్తున్నది. ఆ సంఘానికి సాయర్ ఒక జాబు వ్రాస్తూ పై విషయాన్ని వెల్లడించారు. న్యూస్‌ప్రింట్ తయారు చెయ్యడానికి పనికి వచ్చేముడి పదార్థం కనిపెట్టే నిమిత్తం బ్రాజిల్, చిలీ, మెక్సికో, బొలీవియా, కొలంబియా, కోస్టారికా, క్యూబా, ఈక్వెడార్, పెరూ, వెనిజులా, ఇతియోపియా, ఇండోనేషియా పాకిస్థాన్, కాయిలాండ్‌లలో పరిశోధనలు జరుగుతున్నాయి.

వి. కె. కృష్ణమీనన్

న్యూయార్క్, అక్టోబరు 14

సంయుక్త రాజ్యసమితి సర్వసభ్య సమావేశానికి వెళ్ళే భారతప్రతినిధి వర్గ సభ్యులలో ఒకరయిన వి. కె. కృష్ణమీనన్ ఇక్కడికి వచ్చారు. భారత ప్రతినిధివర్గం ఈ సమావేశాని ప్రత్యేక ప్రతిపాదనల నేటివైన తెస్తున్నదా అని పత్రికా ప్రతినిధులు ప్రశ్నించగా భారత ప్రభుత్వానుండి ప్రతినిధివర్గం కొన్ని ఆదేశాలనుపొందినదని అనివిషయం చెప్పడానికి వీలులేదని అన్నారు. (యు. పి. ఐ.)

సాంఘిక సేవకుల నియామకం

గ్రామాభివృద్ధికి తోడ్పాటునకు

హైదరాబాదు, అక్టోబరు 15

ఎన్ఫంటోళ్ళ, కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాలలో పనిచేయడానికి కొందరు సాంఘిక సేవకులను అధికారి విశ్వనాథ్ ద్వారా త్వరలో నియమిస్తారు.

వాలంటీర్లపై హైదరాబాద్ సాంఘిక సేవాశాఖ సూపర్ వైజ్ చేస్తూ వారికి కొన్ని ఆలోచనలు యివ్వబడుతాయి, గ్రామసేవకులకు కొన్ని పనులకు శిక్షణ యిచ్చిన తరువాత కొన్ని గ్రామాలలో వారి సేవలు కేంద్రీకరించడానికి వారిని అన్ని కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాలకు పంపిస్తారు, వారు గ్రామాలను పరిదర్శించి మోడల్‌లో ఉండే టట్లు చూచడానికి ప్రయత్నించడమే గాక ప్రజలలో వివిధ శాఖాధికారులతో ఏకీభావాన్ని కలిగించడానికి, వారిలో అవిద్యను నిర్మూలించి, అంటరాని తనాన్ని తుడిచివేయడానికి కృషిచేస్తారు. ప్రతి యింటికి ఒక పాయిఖానా బొందడం ఉండేటట్లు వారు శ్రద్ధతీసుకొంటారు. దానివలన ఎవరు దాహంతుడే తియారవుతుంది గ్రామస్థులు ఆరోగ్యవంతులుగా ఉండేటట్లు చూడటం ఈ సేవకులకు మరొక కర్తవ్యం (ఎ. ఎన్. ఎస్.)

సేకమిటీ రిపోర్టు

ప్రభుత్వం పరిశీలిస్తున్నదట

హైదరాబాద్, అక్టోబరు 15

హైదరాబాదు ప్రభుత్వం సాంకేతిక విద్యావిషయమై సెకమిటీ నివేదికను హైదరాబాద్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలుస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వంచే నియమింపబడిన సాంకేతిక విద్యపై సలహా సంఘం త్వరలో ఈ నివేదికను పరిశీలించి, ఆర్థిక పరిస్థితిని బట్టి అనేదికలో ఎంతవరకు ప్రభుత్వం అమలు పరచగలదు ప్రభుత్వానికి సిఫారసు చేస్తుంది విద్యార్థులు పని ఖర్చు పెట్టి పూర్తి చేసిన తరువాత వ్యవసాయం చేయడానికి అనుగుణంగా పారిశ్రామిక పాఠశాలలకు మోడల్ పరుగు పొలం స్థాపన విషయమై ఈ కమిటీ సిఫారసులను అంతిమ నిర్ణయానికి ప్రభుత్వం అంగీకరించింది.

పరుగుపొలం జరపబడిన పారిశ్రామిక పాఠశాలలు తెరుచబడుతాయి. పరుగుపొలం శిక్షణలో విద్యార్థులు మెకానికల్ వ్యవసాయ పనిముట్టులను ఉపయోగించడం నేర్చుకొంటారు. (ఎ. ఎన్. ఎస్.)

సిలికోసిస్ వ్యాధికి నష్టపరిహారం

కార్మికుల నష్టపరిహార రూల్సు ప్రకారం వర్తిస్తుంది

హైదరాబాద్, అక్టోబరు 15

1923 రాష్ట్రపతి నష్టపరిహారచట్టం క్రింద హైదరాబాద్ "సిలికోసిస్" రూల్సు అమలుజేసి కొన్ని రూల్సులను హైదరాబాద్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ రూల్సు ప్రకారం తమ ఉద్యోగ కాలంలో ఈవ్యాధి సంక్రమిస్తే కార్మికులు నష్టపరిహారానికిదరఖాస్తుపెట్టుకోవచ్చును. అదేవిధంగా కార్మికులపై ఆధారపడివుండే కుటుంబీకులు యీ వ్యాధివలన ప్రాణాన్ని కోల్పోయే పక్షంలో వారుకూడ దరఖాస్తులు పెట్టుకొనవచ్చును.

"సిలికోసిస" అనే రోగం బంగారు గనులు, పోర్సిలిన్, సిమెంట్, గ్లాస్, రాతి, మెటల్ పర్యుమ్యూనుగల పరిశ్రమలలోని కార్మికులకు తరచు వస్తూ వుంటుంది. (యు. పి. ఐ.)

స్వామీజీ అస్వస్థత

హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రామానందతీర్థ గత మూడు దినాలుగా అస్వస్థతగా ఉన్నారు. ఆయన అన్ని కార్యక్రమాలను రెండురోజులు

దీపావళి పండుగ నిమిత్తం

(క్రొత్తస్టాకు)

పట్టుచీరలు- నూలుచీరలు. బ్లౌజుగుడ్డలు ౫॥ 5-6-7-8-9 అనేక గ్రామాలనుంచి అనేకరకాలు క్రొత్తడిజాయిన్సు గల బార్డర్లు గ్యారంటీ రంగులతో సరసమైన పేటిధరలకు అమ్మబడును మరియు లిన్నీ, మిల్లుగుడ్డలు కంట్రోలు ధరలకు దొరుకును. దయచేసి మా దుకాణానికు రాగలందులకు కోరుచున్నాము.

యెం. నర్సింలు క్లాత్‌మర్చంట్

కోటి సమీపము: సుల్తాన్‌బజారు హయిద్రాబాదు

A. A.

దీపావళి కానుక

మొహియొద్దీన్ మహల్లాలో హనుమంతుని దేవాలయం వద్ద ఒక "బాడ" వేలం వేయబడును. 19 అక్టోబరు ఆదివారం, ఉ॥ 10 గంటలకు మునిసిపల్ నెం. 66, 67-B_ కిరాయి నెల 1 కి రూ. 51/- వస్తున్నది, మూడుమార్లు వేలం చేయబడును.

మంసి అండ్ కో ఆక్షనర్స్, శంకర్‌బాగ్.

6 వ సమిష్టి వారం

ఈస్టు ఇండియా ఫిలిం కంపెనీ వారి

'సంక్రాంతి' తెలుగు

శాంతాకుమారి, సావిత్రి, శ్రీరంజనీ జూనియర్,

సాగర్ • రాజేశ్వరి

హైద్రాబాద్ సికింద్రాబాద్

నేటిరాత్రి 2 వ వారం నేటిరాత్రి

అశ్వినీ వారి

'మాయలఫకీరు'

(తెలుగు)

తారాగణం:- అంజలీదేవి, నాగేశ్వరరావు, వగైరా.

రాహత్ మహల్

ముషీరాబాదు — హయిద్రాబాదు.

ఆటలు సమయములు మామూలే.

నేటిరాత్రి 6 వ వారం నేటిరాత్రి

ప్రజామోదముపొంది చిత్రమనడానికి ప్రజల పోషణే సాక్ష్యం.

కాయార్ట్స్ వారి

"పూవం"

అశోక్‌కుమార్, కామినీ కౌశల్

లిబర్టి

బషీర్‌బాగ్ ... హయిద్రాబాదు

ఆటలు సమయాలు మామూలే.

రేపు మ. 3-30 కు బ్రహ్మాండమైన విడుదల

బిగేల్ మనిపించే సంగీతమయ చిత్రం.

సున్నీ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి

'ఒ బుల్'

తారాగణం:- నర్గిస్, దిలీప్‌కుమార్, మునవ్వర్ సుల్తానా.

డైరెక్టర్: సున్నీ. మ్యూజిక్: నౌషాద్.

మినర్వా టాకీస్

ఫోన్ నెం. 7419, సికింద్రాబాదు.

రేపు 3 ఆటలు: మ 3-30, 6-30, 9-30.

నేటిరాత్రి "లాడ్లి"

గ్రామవార్తలు

ఖమ్మంమెట్టు ఇల్లందు రోడ్డు

ఖమ్మం, అక్టో 15

ఖమ్మంమెట్టు కర్తకవ్రఘ అధ్యక్షులు శ్రీ సుగ్గల అక్షయలింగంగారు ఈవిధంగా తెలియజేస్తూవున్నారు- "ఆహారధాన్యాల విషయంలో గత నెలలోపడిన ఆదుర్దా ఈనెలలో అంతగా పడవలసిలేదు. భగవంతునిదయవలన మనరాష్ట్రంలో ముఖ్యముగా కరంట్, నల్లగొండజిల్లాలలో పడిన వర్షము వరిజలకు కొంత ఆశాభావాన్ని కలిగింపజేసింది- కరిపంటనాట్లు ఇడివంకరకు పరుగు లేదనీ, జొన్నపైరు మాత్రము ఈసంవత్సరం పుష్కలంగా పుడుతదనీ రైతులు మంచి ఆశతోవున్నారు, అయినా గ్రామాలలో పూర్తిగా పనులు లేని కారణంగా కొనుగోలుశక్తి తగ్గిపోయిన వారి సౌకర్యార్థము మనఆహారశాఖా మంత్రి గౌ॥ చెన్నారెడ్డిగారు చౌకడిపోలను పెట్టించి ఆహారధాన్యాలు సప్లయిచేయిస్తూవున్నారు- ఇంకనూ వరిజలకు అత్యవసరమగు పనులను ప్రారంభించుట ద్వారా కూడా వాటికికొంత కూలి దొరకు ఏర్పాట్లు ప్రభుత్వంచేయవలె. మంత్రిగారు ఇట్టి పనులు తప్పక కల్పించెదరని వాగ్దానముజేసిరి. ఎం ఎండుకలనూ ఆలస్యముగుచున్న...

ముఖ్యముగా ఇల్లందు, ఖమ్మం పట్టిరోడ్డుకు పక్కా మరమ్మత్తు చేయించటానికి ప్రారంభించాలి. ఇది చాలా అవసరం. ఈరోడ్డుపై ఎండాకాలములో బస్సులు లారీలు కూడా నడిచినవి. రైలు సౌకర్యాలు కూడా లేని ఈ గ్రామాలకు యీరోడ్డు ఒక ప్రాణదము. ఈవిషయం ప్రభుత్వం వెంటనే కనుసంచి పనిప్రారంభించాలని మనవి చేస్తున్నాను-

ఖమ్మంమెట్టులో స్థానికంగా నివసిస్తూవున్న వందలకొలది పడ్డెరకుటుంబాలు పనిలేకయిబ్బందిపడుతున్నవి. స్థానిక మునిసిపాలిటీవారును టింబరు డిపోరోడ్లనూ, గైగిట్ మార్కెటు రోడ్లనూ, గుట్టలబజారు రోడ్లనూ ఈ కొనుగోలుశక్తిని సమకూర్చుటకై పలయు పనులలో ప్రారంభించి కొనసాగించుట అవసరమని కూడా తెలియచేయుచున్నాను.

ఖమ్మంమెట్టుకు మరొక బ్యాంకు

(స్వ వి)

ఖమ్మం అక్టో 15

ఈనెల 7 వ తేదీరాత్రి ఖమ్మంమెట్టు కర్తకవ్రముఖులు కర్తకసంఘ కార్యాలయంలో సమావేశమై స్థానికంలో ఒకస్టేటుబ్యాంకు బ్రాంచి వుండుటవలన కలుగుచున్న అసౌకర్యాలు, రెండవ బ్యాంకుయొక్క అవశ్యకత, రెండుబ్యాంకులు లాగా పనిచేసినప్పటి సౌకర్యాలన్నీ సవివరముగా చర్చించుకొని రెండవబ్యాంకును తక్షణమే వంత త్వరలో ఏర్పాటు చేయించుటకు తీర్మానించుకొన్నారు-

దొంగతనాలు - గుండాతనం

(స్వ. వి.)

ఖమ్మం అక్టో 15

సెప్టెంబరునెలలో ఖమ్మంమెట్టులో విపరీతముగా దొంగతనాలు జరిగినవి. అన్నీ చిన్నచిన్నవి అరవేసినబట్టలు మొదలుకొని యిండ్లలో పాత్రసామగ్రి, వెండిసామానులు, దాదాపు 20 కోట్ల దొంగిలింపబడినవి. వీటిలో కొంతసామాను దొరికినట్లుగా కూడా తెలియవస్తున్నది.

గతరాత్రి జగన్నాథం అనే అతడు బాగా త్రాగివచ్చి లక్ష్మీనరసమ్మ అనే ముత్రాచి ఆమెను బాగా చావమోదినట్లు తెలుస్తున్నది. పోలీస్ వారు అప్రమత్తులై యిట్టి గుండాచర్యలను దొంగతనాలను అరికట్టాలి-

జగిత్యాల

14-10-52

గాంధీజయంతి సందర్భముగా విద్యార్థులచే ప్రభాతఫేరీ తీయబడినది. సెంట్రల్ హయిస్కూళ్ళలో, సర్దార్ పటేల్ పథకములో ఉన్నత పాఠశాలలో సూజండా పండుగ జరిగినది. సర్దార్ పటేల్ పథకమున స్థానిక హరిజనుల సహాయమున హరిజనులకు భూదానగడ్డలు బియ్యం జొన్నలు పంచబడినవి. ఉన్నతపాఠశాలలో 11 గంటలనుండి 2 గంటలవరకు నూలుతడుపుట. గీతాపఠనం వాగ్వివాద పోటీలు, ఫుట్‌బాల్ పోటీలు జరుపబడినవి.

అఖండ సూర్యాయజ్ఞము

ఒగత్యాల, అక్టోబర్ 15

ఇప్పటి శ్రీరామ మందిరములో త్వరలోనే శ్రీయుత విశ్వనాథశాస్త్రి గారి ద్వారా అఖండ సూర్యయజ్ఞము ఏడుదినములు జరుగునని తెలియచున్నది. ఆ సందర్భములో ప్రతిదినము రుద్రాభిషేకాలు, విష్ణుసహస్రనామార్చనలు, సామూహిక పట్టాభిషేకము ఏడు దినములు అన్నదానము జరుగగలదు. పండితులకు ఆహ్వానములు పంపబడుచున్నవని శ్రీయుత విశ్వనాథశాస్త్రిగారి ద్వారా తెలిసినది. కార్యక్రమము పరిపాలించుటకు, కార్యక్రమము జరుగుటకు కార్యకర్తల నియామకము జరుగుచున్నదని పైవారు తెలిపిరి. భక్తులు పదవ కళాశము, భాగవద్గీత పారాయణము, వ్యాఖ్యానము నూడ జరుగగలవు.

గాంధీ గ్రంథాలయము

నెల్లికదురు, అక్టోబరు 15

మానుకోట తా॥ నెల్లికదురు గ్రామం లో 11 అక్టోబరు తా॥ ౫॥ 5 లకు నెల్లికదురు పాఠశాలయందు గ్రామ ప్రముఖులందరు సమావేశమై స్థానిక గాంధీ గ్రంథాలయము అభివృద్ధికై దీర్ఘముగా చర్చించిరి. తూర్పు గుర్రగొర్తు సభ్యులను ఎన్నుకొనిరి. 1 శేషగిరిస్వామి గారు అధ్యక్షులు. 2 లక్ష్మీనారాయణ గారు కార్యదర్శి, 3 జనార్దనరావుగారు, ఉపాధ్యక్షులు- డా॥ శ్రీహరిగారు సహాయకార్యదర్శి కార్యకర్తలు: 1. లోదండరాంరావుగారు 2. అహ్మద్ హుస్సేనుగారు 3. రామూర్తిగారు వెంకటాద్రిగారు 5. పరిపూర్ణతిట్ల సత్యనారాయణగారు 6. కేసుల సత్యనారాయణగారు 7. ఆర్. సత్యనారాయణగారు. 8. సీతారామాంజనేయులుగారు 9 కె. రాంరెడ్డిగారు, 10. బుచ్చిరెడ్డిగారు 11 బుల్లబ్బి రంగయ్యగారు, 12. డా॥ శ్రీపతిగారు, 13. బ్రహ్మయ్యగారు

"టాకా-ఎన్నికలు"

"పరంకళ్ తా॥ తొర్రికల్పాలు లో ఆపరేటివ్ అసోసియేషన్ (టాకా) మహాసభ వరంగల్ జిల్లా) డిప్యూటీ కలెక్టరు శ్రీ శ్రీనివాస అయ్యంగారు గారి అధ్యక్షతన అక్టోబరు 10 జరిగినది. సుమారు (1500) మంది పేటాదార్లు వాటాదార్లుగా పాల్గొన్నారు. పి. డి. ఎఫ్. కార్యకర్తలు భాగస్వాములు కొనివారు కొంతమంది సభలో గల్లంతును లేవదీయుటకు ప్రయత్నించారు. కాని విఫలులై తుదకు సభకుండే వెళ్ళిపోయినారు. సభ ఎన్నికలు ప్రశాంతముగా జరిగినవి. శ్రీ ఎడు ముదల రాఘవరెడ్డిగారు అసోసియేషనుకు అధ్యక్షులుగా ఎన్నికైనారు.

చేనేత కార్మిక దినము

ఆమనగల్లు అక్టోబర్ 15

తేది 9-10-52 సాయంత్రం హయికే టి. సి. సి. చీఫ్ ఆర్గనైజర్ శ్రీ ఎం. చెన్నకేశవులు గారి అధ్యక్షతన పట్టి చేనేత కాంగ్రెస్, మరి సహకారసంఘ సభ్యులు సమావేశమయినారు. ఇందు హయిద్రాబాదు సెంట్ చేనేత కాంగ్రెస్ మహాసభ, అఖిలభారత చేనేత ప్రతినిధుల సమావేశములో తీర్మానించి నవివయములను గూర్చి విపులముగా తెల్పిరి. పిదప సంబంధ 1 వ తేదీ అంతర్జాతీయ సహకార దినోత్సవముతో పాటు చేనేత కార్మిక దినము కూడ గొప్ప ఊరేగింపులద్వారా స్థానిక మరియు పరిసర గ్రామాలలో జరుపవలయునని నిర్ణయించబడినది. మరియు చేనేత వృత్తిరక్షణకు ప్రభుత్వముండి కావలసిన నిధికై మెమోరాండములు కాపీలను భారత ప్రధానమంత్రి, నెహ్రూ శ్రీ రాజాజీ, శ్రీ ఆచార్యవినోబా భావేగారులకు పంపుటయే కాక రెండు రోజు తరువాతి దాదాపు తా॥ ఎల్లమర్తి సమీపమునకు చేనేత వృత్తి సహాయార్థమున కోర్కెలను తీసుకొని ప్రభుత్వదృష్టి ఇటుదీ నాలస్థలో ఉన్న కుటీర పరిశ్రమవైపు మరల్చుటకై రాయభారము ప్రతినిధులు వెళ్ళవలయునని నిర్ణయించ నైనది.

హిందీపరీక్షలు

యాదగిరిగుట్ట, 15-10-52

హిందీప్రచార సమితి మహాబూబాబాదు కేంద్రవ్యవస్థాపకులు శ్రీ వాడవరపు పురుషోత్తంగారి వినముగా తెలుపుచున్నది.

(1) హయిదరాబాద్ రాజ్యహిందీ ప్రచారసభవారి ప్రథమ, మధ్యమ, ఉత్తమ విశారదపరీక్షయు భూషణపరీక్షలు 15 ఫిబ్రవరి 1952వ జరుగును.

(2) పాఠ్యక్రమము మారినది, తెలుసుకొనుటకు కార్డువ్రాసినచో తెలుపబడును.

(3) అభ్యర్థులు, అభ్యర్థిపత్రములు పూరించి శుల్కయుక్తముగా ఆయా కేంద్రములలో 31 డిసెంబర్ 1952 వరకు యివ్వవలయును.

(4) నేరుగా, ఉత్తమ, విశారద, భూషణ పరీక్షలలో పాల్గొనగోరువారు ముందుగా అనుమతి పొందవలయును.

(5) అనుమతితో నేరుగా హాజరైనవారు, 25 నవంబరు 1952 వరకే అభ్యర్థిపత్రములు పూరించి శుల్కయుక్తముగా యివ్వవలయును

నిరాహారదీక్ష వాయిదా

కొత్తగూడెం, అక్టో 15

తాండూరు కాలరీల కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ వి. డి. దొరస్వామి అక్టోబరు 11 వ తేదీనుండి నిరాహారదీక్ష ప్రారంభించవలసివుండి కాని కార్మికుల కోరికపై వరించి ఈవ్యవహారమును వాయిదా వేశారు

యూనియన్ తోగల విభేదాలను పరిష్కరించి విధముగా పరిష్కరించడానికి మేనేజిమెంటుకు అవకాశము యివ్వడానికి శ్రీ దొరస్వామి యీ నిర్ణయానికి వచ్చాడట.

(ఎ-ఎ-ఎస్-)

సింగిరాజుపల్లి గ్రామ వ్యవహారాలు

(స్వ. వి.)

వరంగల్ అక్టోబర్ 13

సమీపాన సింగిరాజుపల్లి గ్రామవాసులు, తమ సీనియరు సర్దకు తమ గ్రామ పోలీసు పటేలు, చేసే అక్రమాలన్నిగురించి, మరి మరి, పట్వారిగారి [illegible] ప్రభుత్వ ద్వారా విన్నవించు కోవటమే కాక వారికి వారికల్ల అనేక అన్యాయాలను కూడా తెల్పుకొన్నారట. వారు తహసిల్దారుగారికి పెట్టుకొన్న దరఖాస్తు పదుగురి లేదనుకుంటా మొగ్గానికి ఒక రూపాయి చొప్పున వైతులబద్దలు చేసి ఇంటి పెక్కచేసిన పాగాలకు కొంత డబ్బును వసూలు చేయటం జరుగుతున్నదని తెలుపుకోబడినది. హరిజనులందరి పట్టిరాకి తీసుకోబడుతున్నదట.

ఆంధ్ర యువజన సంఘం

కందవెల్లి, అక్టోబర్ 15

పేములగోవిందరెడ్డిగారిలా తెల్పుతున్నారు.

ఆదివారం తాలూకాలోని తొగ్గాయములో ఆంధ్రయువజన సంఘ యాజమాన్యమున గాంధిమహాత్ముని జయంతి జయప్రదముగా ఎడ్లబండిపై వూరేగింపుతో జరిగినది జనులతండోపతండాలుగావచ్చి ఉత్సాహముతో పాల్గొనిరి. తర్వాత 5-30 గంటలకు బహిరంగసభ శ్రీ వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతన జరుపబడెను. ఆసభలో గాంధీగారి చరిత్రను అనేకులు అనేకవిధములుగా ప్రజలకు బోధించిరి-మద్యపానము మానివేసినవారి పిల్లలకు పిండ్లు ఫలహారములు పంచబడెను. కార్యదర్శిగారి కృతజ్ఞతాభివందనములతో సమావేశము ముగించబడెను.

నిరుద్యోగుల సమావేశం

సికింద్రాబాద్, అక్టో 15

యిటీలల చిలకలగూడ లోని లక్ష్మీ భవనానికి ఎదురుగానున్న మైదానంలో నిరుద్యోగుల సమావేశంజరిగింది- ఈ సమావేశంలో అఖిల హయిదరాబాద్ మహిళా కాంగ్రెసు, రైతు కూలీ సంఘ వాయనులు ప్రసంగించారు. శ్రీమతి జె ఈశ్వరీబాయి అధ్యక్షత వహించింది. శ్రీ పురుషోత్తం కూడా ప్రసంగించారు.

నిరుద్యోగం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితిని ముఖ్యమంత్రి శ్రీ బూర్గులరామకృష్ణరావుగారికి తెలియజేయడానికి మహిళా కాంగ్రెస్ తరుపున, రైతు కూలీ సంఘం తరుపున ప్రతినిధివర్గం నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

(ఎ-ఎ-ఎస్-)

ఎన్నికల అర్హత

హయిదరాబాదు, అక్టో 15

శ్రీయుతులు వి-వి- అనంతరెడ్డి మరొక బి.వి. అనంతరెడ్డి, చెన్నారెడ్డి, గులాబ్‌చంద్ ఎన్. ఎతిరాజ్ రావు గారలపై అర్హతను ఎన్నికల కమీషన్ రద్దుచేసింది.

రాష్ట్ర శాసనసభకు పోటీచేసిన మరొక 16 మందిపై అనర్హతను నిర్ధారణచేస్తూ గెజిట్ ప్రకటనజరిగింది ఎన్నికల ఖర్చులవివరాలు అందజేయనందువలనే ఈ అనర్హత జరిగింది

(యు. పి. ఐ.)

రాయచూరు మహాబూబునగర్ జిల్లాలు

సంఘరాయంత్రిచే ఆహార పరిస్థితి పరిశీలన

హయిద్రాబాదు, అక్టోబర్ 15

ఇటీవల పరిపాలన వ్యవసాయశాఖామంత్రి శ్రీ యం. చెన్నారెడ్డిగారు యాన్వి, సింధనూరు, గంగావతి, కొప్పల్ ప్రాంతాలలోని ఆహారపరిస్థితిని పూర్తిగాపరిశీలించడానికై పర్యటించారు. ఈతాలూకాలకు వెడుతూ దారిలో మంత్రిగారు పక్క గ్రామాలలోఆగారు. కొత్తగా ఏర్పడిన తా॥ పరిపాలనా కమిటీలలో వ్రాయడం గురించి అచటి ఆహారపరిస్థితిని తెలుసుకున్నారు. వారికి ఎన్నిజొన్నలు అవసరమో అన్ని సరఫరా చేయగలమని వాగ్దానంచేశారు. త్రిభుత్వం ఇప్పటికే రాయచూరుజిల్లాలో సహాయ కార్యక్రమాన్ని మొదలు పెట్టిందనీ, తాను ఈవిషయంలో శ్రద్ధ తీసుకొని పనిని ఎప్పటికప్పుడు చేయిస్తానని తెలియజేశారు. యాన్వీలో ఒక పెద్ద బహిరంగసభలో ప్రసంగించారు.

మంత్రిగారు మునీరాబాద్ వెళ్ళి నూవరెంటింగ్ ఇంజనీరు ఇతరఅధికారులతో సహా తుంగభద్రా గ్రామము, ఇతర స్థలాలను తనిఖీచేశారు. మునీరాబాదు గ్రామంలో ప్రజాసంఘమయిన బహిరంగసభలో ఉపన్యసించారు.

తరువాత మంత్రిగారు మహాబూబ్‌నగరు జిల్లాలో పర్యటించారు. ఆదే రాత్రి జిల్లా కాంగ్రెస్ కమిటీవారు ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఉపన్యసించారు.

క్రొత్తగా ఏర్పడిన ప్రథమ ప్రజామంత్రి మార్గాన్ని గురించి ప్రస్తావిస్తూ కాంగ్రెసువారి పాలన పంతొమ్మిదిన్నర సంవత్సరాలు అధికారంలో వుందన్నారు. ప్రజల విశ్వాసమే వారిని దేశసేవ చేయడానికి ధైర్యం, పౌరుషం కలగజేసిందన్నారు. ప్రజలకు తరతరవున్న విశ్వాసమే తనను కంట్రోళ్ళు తొలగించడానికి, ధైర్యంగా ముందుకు నడుపుచేయడానికి పురికొల్పింది. ప్రస్తుత ప్రభుత్వ దగ్గర విద్యాంతస్తు, చక్కెర, గుడ్డ, గోధుమలు, జొన్నలు, ఇతర చిన్నచిన్నవి మాత్రం కొనాలున్నయి మొదలగు [illegible] పరిస్థితి సంతృప్తికరంగానే వున్నది. ప్రభుత్వం, తెగిపోయిన చెరువులను బాగుచేసే కార్యక్రమాన్ని తీసుకున్నది. దానితో వ్యవసాయదారులకు చాలా పెద్దలాభంకలుగుతుంది. ఈ మధ్యనే ఇండియా ప్రభుత్వం ఒక మహబూబునగరం జిల్లాలో తెగిపోయిన చెరువులను మరమ్మతు చేయించడము కోసం- 38 లక్షలు పెద్దమొత్తాన్ని మంజూరుచేసింది. ఇతరులు సహాయం కొరకు ఎదురుచూడకుండా రైతులు తమస్వశక్తిమీద ఆధారపడి ఉండాలని సలహా యిచ్చారు.

బహిరంగ సమావేశం తరువాత ఈ మధ్యనే ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవంచేయబడిన నవయుగ హైస్కూలును తనిఖీచేశారు. మంత్రిగారు సివిల్ సప్లయిస్, వ్యవసాయ గిడ్డంగులను కూడా తనిఖీచేసి కలక్టరు ఆఫీసులో క్రొత్తగా ఏర్పడిన జిల్లా సప్లయి కమిటీలో ఉపన్యసించారు.

బోరుఆఫ్ రెవిన్యూ

హయిద్రాబాద్, అక్టోబరు 15

బోర్డు ఆఫ్ రెవిన్యూ సభ్యులలో ప్రభుత్వం యీక్రింది విధంగా పనిని కేటాయించింది.

శ్రీ సి.వి. సుబ్బారావు వ్యవసాయక సంస్కరణలు, సివిల్ సప్లయిల సభ్యుడు గులాం హయిదర్. లాండ్ రెవిన్యూ సభ్యుడు శ్రీ నాగేంద్రబహదుర్ ఆఫ్ కారీ, కలెక్టర్లు. ఖాదీ విభాగాల సభ్యుడు, శ్రీ బి. రామచంద్రరావు సెటిల్‌మెంట్సు, రిజిస్ట్రేషన్ మరియు ఎండోమెంట్సు వగైరాలకు సభ్యుడు. (యు పి.ఐ.)

ఎన్నికల అర్హత

హయిదరాబాదు, అక్టో 15

శ్రీయుతులు వి-వి- అనంతరెడ్డి మరొక బి.వి. అనంతరెడ్డి, చెన్నారెడ్డి, గులాబ్‌చంద్ ఎన్. ఎతిరాజ్ రావు గారలపై అర్హతను ఎన్నికల కమీషన్ రద్దుచేసింది.

రాష్ట్ర శాసనసభకు పోటీచేసిన మరొక 16 మందిపై అనర్హతను నిర్ధారణచేస్తూ గెజిట్ ప్రకటనజరిగింది ఎన్నికల ఖర్చులవివరాలు అందజేయనందువలనే ఈ అనర్హత జరిగింది

(యు. పి. ఐ.)

మృదువైన సిరోజములు

సొగసుగా అగపడును

స్వస్తిక్ వారి

సువాసన

కాస్టరాయిల్

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, వాడాలా బొంబాయి.

Som 173.

అది ఆమెకెన్నడూ ఆశాభంగం కలిగించలేదు!

పల్లెలకు పట్టణాలకు పాల్గొనుచున్న స్త్రీలు తమ "అరుణ"పై ఆధారపడిరి. అది వారికెన్నడూ ఆశాభంగం కలిగించలేదు. పండువైన మూలికలచే తయారు చేయబడిన "అరుణా" స్త్రీల బుతు సంబంధమైన వ్యాధులను దూరమై సర్వకాలమును కలిగియున్నవి

అరుణ

ప్రసిద్ధ గర్భాశయ బలవర్ధక ఔషధము

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్, మద్రాసు-17

నల్లగొండజిల్లా ఏజంటు: డా. యం. వి. గుప్త నల్లగొండ.

ఇండియాలో తయారైన మొదటి

రెఫ్రిజిరేటర్

"కళింగ"

చిరకాలం మనడానికి, ఉపయోగపడడానికి,

సింగిల్ ఫేజ్ 230 వోల్టులు

7.5 క్యూబిక్ అడుగులు

ఎటువంటిలోపాలు యేర్పడకుండా

ఒక సంవత్సరం గ్యారంటి

ధర ఐ. జి. రూ. 1800/- ఎక్స్-గోడౌను, సికింద్రాబాదు

తయారుచేయువారు :-

కళింగరెఫ్రిజిరేటర్స్ కార్పొరేషన్ లి.

[ఒరిస్సా] కటక్ [ఇండియా]

అన్నిరకాల రెఫ్రిజిరేటర్లు రిపేర్లు చేయబడును.

హైద్రాబాదు రాష్ట్రానికి స్టాకిస్టులు :-

అసోసియేటెడ్ ఎంటర్‌ప్రైజెస్

66/40-B-6 కింగ్స్‌వే, సికింద్రాబాద్

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ కార్యదర్శి కార్యాలయం. తి. 11 అక్టోబర్ 52

1952 అక్టోబరు మాసపు సాధారణ సమావేశ

నోటీసు

ఈ క్రింది పంశాల సమాలోచనకై అక్టోబరు మాసపు సాధారణ మునిసిపల్ కార్పొరేషన్ సమావేశం 20 అక్టోబరు 1952 సోమవారం, సా॥ 5 గంటలకు కార్పొరేషన్ హాల్ లో జరుగుతుంది:-

(1) మినిట్సు అంగీకారం

(2) దర్యాప్తులు

(3) జూలైనుంచి సెప్టెంబరు 1952 వరకు కార్పొరేషన్ సమావేశాలలో మునిసిపల్ కౌన్సిల్ హాజరీ స్టేటుమెంటు.

(4) మునిసిపల్ కార్మికులకు సెలవుల విషయమై, లేబర్ కమిటీ తీర్మానం.

(5) స్థాయిసంఘ సమావేశాల్లోనూ, ప్రత్యేకకమిటీ సమావేశాలలోనూ మునిసిపల్ కౌన్సిలర్ల ప్రశ్నల గూర్చి స్థాయిసంఘ తీర్మానం.

(6) మున్సిపల్ కార్మికులకు సెలవుల మంజూరికినీ, వేరే యేర్పాటుచేయడానికినీ వుండవలసిన అధికారాల గూర్చి స్థాయిసంఘ తీర్మానం.

(7) 'బి' వార్డులో మునిసిపల్ కార్మికుడు చంద్రయ్య వ॥ బసవయ్య, పనిచేయకుండి హాజరీ గూర్చి స్థాయిసంఘ తీర్మానం.

(8) పత్రికలకు ప్రకటనలు పంపడానికై మొత్తం మంజూరి గూర్చి స్థాయిసంఘ తీర్మానం.

(9) సర్కిల్ కార్యాలయాలకు ఇనపపెట్టెల ఖరీదు విషయమై స్థాయిసంఘ తీర్మానం.

(10) పబ్లిసిటీ ఆఫీసరు నియామకంగూర్చి స్థాయిసంఘ తీర్మానం.

(11) స్టేట్ బ్యాంకులో నిలవల పెట్టబడిగూర్చి స్థాయిసంఘ తీర్మానం.

(12) వృత్తిపన్ను వసూలుచేయడానికై, తాత్కాలికంగా నియుక్తులైన బిల్లుకలెక్టరులకు సైకిలు అలవెన్సు మంజూరి విషయమై స్థాయిసంఘ తీర్మానం.

(13) మునిసిపల్ కార్మికులు గైర్ హాజరీఅయిన రోజులను సెలవులలో కలుపుకునే విషయమై స్థాయిసంఘ తీర్మానం.

(14) మోజాం జాహీ మార్కెటువద్ద వసూలుచేయబడిన పాన్ పట్టి మొత్తాన్ని, వారు చేసేవిషయమై స్థాయిసంఘ తీర్మానం.

(15) పన్నుశాఖలో క్లర్కును నాసిరుద్దీన్ భార్యకుల్సుమ్ బేగంగారి రియాయతీ జీఫా మంజూరి విషయమై స్థాయిసంఘ తీర్మానం.

(16) వృత్తిపన్ను వసూలుకై తాత్కాలికంగా నియుక్తమైన పరిమితిని పెంచడంవిషయమై స్థాయిసంఘ తీర్మానం.

(17) సైకిలారీ డ్రైవరుపదవి మంజూరీగూర్చి స్థాయిసంఘ తీర్మానం.

(18) మశూచినిరోధ ఇంజెక్షన్ల ఖరీదుకై మొత్తాన్ని మంజూరు విషయమై హెల్తుకమిటీ తీర్మానం.

(19) లేబర్ కమిటీ సభ్యత్వం నుండి అర్జునకుమారిని నామా గూర్చి కమిటీతీర్మానం.

(20) కాళీగావున్న పురుషకార్మికుని ఉద్యోగం స్థానే స్త్రీని నియుక్తం చేసేవిషయమై లేబర్ కమిటీ తీర్మానం.

(21) మోటార్ కార్ల హెడ్ లాంపు లైటింగుయేర్పాటు గూర్చి శ్రీ మంజూర్ అహ్మద్ ఖాన్ గారి ప్రతిపాదన.

ప్రేంచంద్

మునిసిపల్ కార్యదర్శి.

నేటిరాత్రి 6 వ వారం నేటిరాత్రి

న్యూ ప్రిమియర్ ఫిలిమ్స్ వారి

'నౌబహార్'

తారాగణం:- అశోకకుమార్, నళినీజయంతి, కులదీప్ కౌర్

రాయల్ మరియు కృష్ణా

హైదరాబాదు.

నేటిరాత్రి నేటిరాత్రి

ప్రజలను రంజింపచేసే చక్కని చిత్రం.

ఏ. వి. యం. వారి

బహార్ (హిందీ)

తారాగణం: వైజయంతిమాల, కిరన్ దివాన్, ఓంప్రకాశ్, ప్రాన్, పద్మిని, జేబీతబస్సుం మొ॥

డైరెక్షన్ ఎం. వి. రామన్ ★ మ్యూజిక్ యస్. డి. బర్మన్

చిత్రపురి కిస్

ఫోన్ నం. 7242 — సికింద్రాబాద్

రోజు 2 ఆటలు రా॥ 6-15 మరియు 9-30

మేట్నీలు శుక్ర, శని, ఆది, ఇతర సెలవురోజులలో 3-30

రాజశ్రీ రిలీజు

చిత్ర పరిచయం:

బైజు బావరా

ఎన్నాళ్ళకు డి. ఎన్. చూచ్చు ప్రసిద్ధ పిన్నవారి సంగీత ప్రధానచిత్రం బైజూబావరా నేడు పరిభాత్ లో విడుదల అవుతున్నది. ఇందులో మీనాకుమారి, భారత్ భూషణ్, సురేంద్ర నటిస్తున్నారు. ఈ చిత్రంలో కథతో సంగీతమూ సంగీతంతో కథా చక్కగా సమ్మిళితమయ్యాయి. మొగల్ సామ్రాజ్యంనాటి సంగీత నిపుణుని గాథతో 'బైజూబావరా' చిత్రం ప్రేక్షకుల్ని తన్మయుల్ని చేస్తుంది. బైజూ బావరా చిత్రం నిజంగా అంతర్జాతీయ ప్రదర్శనకే అర్హమైన చిత్రం.

దీనికి ప్రఖ్యాత సంగీత దర్శకుడు నౌషాద్ చక్కని శాస్త్రీయ సంగీతాన్ని సమకూర్చాడు. ఇందులో పదనాథనాథన సంగీత విధానాలు మేళవింపబడ్డాయి. బైజూబావరా, తాన్ సేన్ ల సంగీతపుపోటీ యీ చిత్రంలోని ప్రధానాకర్షణ. తాన్ సేన్ గా సురేంద్ర, బైజ్ నాథ్ గా భారతభూషణ్ ల నటన అద్భుతంగా ఉంటుంది. మీనాకుమారి నాయికా పాత్రధరించింది.

ఈ చిత్రం రాజశ్రీ పిక్చర్సు (సికింద్రాబాద్) ద్వారా విడుదలవుతున్నది.

అపహృతుల పునరుద్ధరణ చట్టం

కొత్త ఢిల్లీ అక్టోబర్ 14

1949 సంవత్సరపు అపహృతస్త్రీల పునరుద్ధరణ చట్టము కాలపరిమితి ఈ అక్టోబర్ 31 తేదీతో పూర్తి కానున్నది. అగ్రయోజన ఆర్డినెన్సు ద్వారా ఇది మరొక సంవత్సరము వరకు పొడిగింపబడగలదు.

ఇంకా పాకిస్థాన్ నుండి పునరుద్ధరింపబడవలసినవారు చాలామంది ఉండటం మూలాన ఈ చట్టాన్ని పొడిగింపవలసిన అవసరం ఏర్పడినది. ప్రస్తుతం పార్లమెంటు సమావేశంలో లేదు కావున ఆర్డినెన్సు జారీచేయవలసిన అవసరం ఏర్పడినది. ఆతర్వాత పార్లమెంటు ద్వారా ఇదిశాశ్వతంచేయబడగలదు.

శివరాంపల్లి గ్రామసేవా కేంద్రం

హైదరాబాద్, అక్టోబర్ 15

గాంధీ సేవనల్ మెమోరియల్ ఫండ్ స్థానిక శాఖ నిన్న శివరాంపల్లి గ్రామ సేవాకేంద్రం నిర్వహణ సమావేశమైనారు. గాంధీ మెమోరియల్ ఫండు అఖిలభారత కేంద్ర సంఘ కార్యదర్శి శ్రీ లక్ష్మీదాస్ పురుషోత్తం కూడా సమావేశానికి హాజరైనవారిలో ఉన్నారు.

స్థానిక శాఖ కార్యదర్శి శ్రీ రామకిషన్ ధూత్ గత సంవత్సరపు లెక్కలను నివేదించారు. 1953 జనవరినుండి ప్రతిపిటా 10 మందికి సర్మాజాత్మక కృషిలో శిక్షణ యివ్వాలని వారిలో ఒక్కొక్కరికి 75 మొదలు 150 రూపాయల వరకు మాసవారీ భత్యం యివ్వాలని నిర్ణయించబడింది.

పాయింత్రం శ్రీ పురుషోత్తం నిర్మాణాత్మక కార్యకలాపాలను కలుపుకొని వారితో ఈ విషయమై సంప్రదించారు.

... ...

పారిశ్రామిక సేవా సమావేశ సందర్భంలో ప్రస్తుతం హైదరాబాదులో ఉన్న పారిశ్రామిక సేవాశాఖ జిల్లాలోని గ్రామసేవా కేంద్రాన్ని సందర్శించారు. వారు కేంద్రంలోని అన్ని శాఖలను పరిశీలించి అక్కడ జరగుచున్న పనిని తెలుసుకొన్నారు.

(ఎ. ఎన్. ఎస్.)

మాజీ భారత చీఫ్ జస్టిస్‌కు జోహార్లు

హైదరాబాదు, అక్టో 15

మాజీ భారత ప్రధాన న్యాయమూర్తి సర్ మారిస్ గాయర్ మరణానికి నిన్న హైదరాబాద్ హైకోర్టులో సంతాపం తెలుపబడింది.

సర్ మారిస్ నిపుణుడైన జడ్జిఅనీ బారిస్టు విద్యావేత్త అని అతనికి జోహార్లు అడ్వకేటు జనరల్ శ్రీ వి. రాజాగారు అడ్వకేట్ హైదరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ గోవిందదాస్ మొదలైనవారలు అర్పించారు.

ప్రధానన్యాయమూర్తి శ్రీ శ్రీపతిరావు పాల్గొన్నారు పైవారు చెప్పిన అభిప్రాయాలతోను సమర్థించారు. సర్ మారిస్ జ్ఞాపకార్థం సంతాపసభ ఆరోజున నిలిపివేయబడింది.

(ఎ-ఎన్-ఎస్-)

మధ్యభారత్ వరిపంటకు చీడ

నాగపూర్, అక్టోబర్ 14

బిలాస్‌పూర్ రాయపూర్ జిల్లాలలోను, జబల్‌పూర్, సుర్గుజా రాయగఢ్ జిల్లాలలో కొద్దిగానూ వరి పంటకు చెబ్బతిన్నది. ఈప్రాంతాలలో వరిపంటకు చీడ పట్టినది. ఈచీడను వదలించడానికి న్యాయాధికారి అధికారులు అన్నివిధాలా కృషి సలుపుచున్నారు. అయినా పరిస్థితి ఆందోళనాస్థితిలో బయటపడలేదు.

(యు-పి ఐ-)

హిందుస్థాన్ టైమ్సు విలేఖరి విడుదల

జోహాన్స్‌బర్గు, అక్టో 14

హిందుస్థాన్ టైమ్సు విలేకరి అలీక్ రైట్ ఆరెంజ్ ఫ్రీ స్టేట్‌లోని విక్ బర్గ్‌లో అరెస్టుచేయబడి మూడు రోజులయినది. ఇరిని కేసు విచారణ ఈనెల 21 వరకు వాయిదా వేయబడినది.

మిస్టర్ రైట్ వై. ఏ. కచాలియా చెరి గోపాందుస్టర్లిగుల జాబితాపై సమకూల చేయబడినారు. మిస్టర్ కచాలియా దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెస్ కార్యదర్శిగా ఇటీవలే పూర్వం పనిచేశారు.

స్పెషల్ జడ్జీలు

హైదరాబాదు, అక్టో 15

జిల్లా మరియు సెషన్సు జడ్జీలకు రిసీ ఆయా ప్రాంతాలలో 1953 క్రిమినల్ లా సవరణ చట్టప్రకారం కేసులు విచారించుటకు స్పెషల్ జడ్జీలుగా ప్రభుత్వం నియమించింది.

నిజాం కళాశాల ఆర్టు అసోసియేషన్

సంస్థాన కళా హోదాగలు శ్రీ ఎం. కె. వెల్లోడి నేటిసాయంత్రము 4 గంటలకు సాలార్ జంగ్ హాలులో నిజాంకళాశాల ఆర్టుఅసోసియేషన్ కు ప్రారంభోత్సవంచేస్తారు.

ఎ-ఎన్-ఎస్.

బిల్డింగ్ కార్మికుల సమావేశం

బిల్డింగ్ వర్కర్ల సమావేశం సుల్తాన్ బజార్ ప్రెస్ బాగులో అక్టోబరు 19 వ తేదీన జరుగనుంది. డా॥ రాజబహదూర్ గౌడ్, తదితర నాయకులు సభలో ప్రసంగిస్తారు.

(ఎ. ఎన్. ఎస్.)

నిజాం కళాశాలా తెలుగు సమితి

ఈ సంవత్సరము, నిజాం కళాశాల తెలుగువిద్యార్థులు, తమ సమితి ఎన్నికలు శనివారము 11 అక్టోబరు నాడు జరిపిరి. ఈ ఎన్నికలందు ఈ క్రిందివారు ఎన్నికోబడిరి.

తుమ్మల లక్ష్మారెడ్డి అధ్యక్షులు, యం. చాయాదేవి ఉపాధ్యక్షురాలు, సమితము రామకృష్ణారెడ్డి కార్యదర్శి.

మాధవదాసుచరిత్రము

(నీలి వీరరాఘవదాసుగారి రచన)

ఆదర్శపురుషుడైన పరమభక్తుడగు మాధవదాసు చారిత్రము. తిరుమంత్రప్రభావము, దొమ్మరిపడుచుఘట్టము, కవితాపటిమ, సాధారణ చదువరులు చదువగునైలి, తోహరాలు, కీర్తనలు, గద్యము, సరళవచనరచన. అపూర్వ కథారాజము.

151 పుటలుగలిగి, త్రివర్ణచిత్రముగల ప్రతి 1 కి 1-8-0

పోస్టేజి ప్రత్యేకము

వలయువారు

వడ్లమూరి రామయ్యనాయుడు

పబ్లిషరు, నెల్లూరు

Edited, Printed and Published by N Narothama Reddy, M.A., for the Golkonda Publications Ltd., at the Golkonda Press, Hyderabad (Dn.)

సమాజాభివృద్ధి కార్యక్రమాలు

యువకులు ప్రముఖ పాత్ర వహించాలని విజ్ఞప్తి

రంగూన్, అక్టో 15

అంతర్జాతీయ పరిస్థితులు చక్కబడడానికి నేటి యువకులు కూడా కృషి చేయాలని బర్మాప్రధాని యూ. అలిప్రాయం. బర్మా రాజ్య సమితికి చెందిన ప్రపంచవిజ్ఞాన పరిషత్తు యూజనాన్యాన్ ఇక్కడజరిగిన విద్యార్థిగోష్ఠిని ప్రారంభిస్తూ ఆయన పై విధంగా పేర్కొన్నారు. 'ప్రపంచ పౌరులుగా యువకులు తమవిద్యుక్త ధర్మాలను నెరవేర్చగలతామను వారి కలలనెరవేరవలసిన విద్య' అనే విషయం మీద ఆసమావేశంలో యీనెల 28 వ తేదీవరకూ చర్చలు జరుగగలవు.

సమాజాభివృద్ధి కార్యక్రమాలలో యువకులను ప్రోత్సహించడమే ఆ సమావేశం యొక్క ముఖ్యోద్దేశమని బొంబాయిలోని న్యాయాధిశిక్షణాలయం ప్రిన్సిపాల్ పి. యం. జోషి అన్నారు. రంగూన్ విశ్వవిద్యాలయములో జరిగిన ఆసమావేశంలో బర్మా ప్రధాని యింకా యిలా అన్నారు. ప్రపంచంలోని వివిధదేశాల ప్రజలు ఒకరినొకరు చక్కగా అర్థం చేసుకొనడమే ప్రపంచ ప్రజాస్వామ్యానికి పునాది. ఆ ఆదర్శసాధనకు ఈగోష్ఠి చక్కగా ఉపయోగపడగలదు- ఆస్ట్రేలియా, కంబోడియా, సింహళం, ఇండియా, ఇండోనీషియా మొదలైన దేశాల ప్రతినిధులు ఆసమావేశంలో పాల్గొన్నారు.

సంపాదకుల హేబియస్ కార్పస్ దరఖాస్తు

హైదరాబాద్, అక్టో 14

"అవామ్" మేనేజింగ్ ఎడిటర్ షయ్యద్ అక్బర్ హుసేన్ ఎం.ఎల్.ఏ "ఎఖ్బాం" సంపాదకుడు మూర్తిజా ముజతాహిది, 'ఫ్రితాబ్' సంపాదకుడు ఇబ్రహీం అజీజ్, "కర్షీద్" సంపాదకుడు షమ్యూల్ గౌసఅలీ మా హైదరాబాదు శాంతిసంఘ కార్యదర్శి [illegible], ఉస్మానియా యూనివర్సిటీ [illegible] అనే విషయంపై ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద వీరి నిర్బంధాన్ని సవాలుచేస్తూ తమనువిడుదలచేయాలనికోరుతూ హైదరాబాద్ హైకోర్టులో హేబియస్ కార్పస్ దరఖాస్తులు దాఖలుచేయబడినవి.

ముల్కీ ఉద్యమ సందర్భంలో సెప్టెంబర్ 3,4 తేదీలలో నగరంలో జరిగిన కల్లోలాల సందర్భంలో వారు పి.డి- చట్టంప్రకారం నిర్బంధింపబడినారు తమనిర్బంధం అక్రమమని పేర్కొంటూ, నిర్బంధానికిచెప్పబడిన కారణాలు పి.డి. ఆజ్ఞకువర్తించే విధానాని ఈ దరఖాస్తుదారులందరూ ప్రతిఘటిస్తున్నారు.

ఇండో-జర్మన్ వాణిజ్య సంప్రతింపులు

ఢిల్లీకి జర్మన్ ప్రతినిధివర్గం చేరిక

కొత్తఢిల్లీ, అక్టోబరు 14

జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్ అధికార వాణిజ్య ప్రతినిధివర్గం నేడు కొత్తఢిల్లీకి వచ్చినది. ఈ ప్రతినిధివర్గం భారతప్రభుత్వం కొత్తవాణిజ్య ఒడంబడికను రూపొందించుకొనగలదు. ఆయిదుగురు సభ్యులతో కూడుకొన్న జర్మనీ వాణిజ్య ప్రతినిధివర్గానికి ఆర్థిక మంత్రి డా॥ వీ. జి. వాల్టర్ పెర్గు నాయకత్వాన్ని వహించారు. ఇకను భారతప్రభుత్వపటేలినకు సమర్పించడానికి ఒక వాణిజ్య మరియు స్నేహ ఒడంబడిక ముసాయిదాను తయారుచేసుకొని తెచ్చారు. రేపటి నుండి భారతప్రభుత్వంతో వాణిజ్య సంప్రదింపులు ప్రారంభంకాగలవు.

విచారణచట్టం కమీషనులు

1952 సంవత్సరపు విచారణచట్టం కమీషనులు సంక్రమించనేసిన అధికారాలను పురస్కరించుకొనిహైదరాబాదు నగరంలో సెప్టెంబరు 3,4 తేదీలలో జరిగినసంఘటనలు, పోలీసులచే జరుపబడిన కాల్పుల విచారణ జరపడానికి ప్రభుత్వ అనుమతి నియమించబడిన అధికారికి ఈనెలదహరించిన చట్టం కాలాపు అన్ని సంబంధాలు అమరిస్తాయని రాజప్రముఖ్ ఉత్తర్వులు జేశారు.

ఉస్మాన్‌గంజ్ ధరలు

గుర్జాలబుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

హైదరాబాద్ 15 10 1952

120 శేర్లు పల్లాజక్కంటికి

వరుపు	37-0-0	55-0-0
పెసర్లు	53-4-0	57-8-0
కందులుపెద్దవి	54-0-0	60-0-0
ఎర్రకందులుచిన్నవి	54-0-0	54-8-0
మినుములు	61-0-0	62-0-0
లంకలు	57-8-0	58-0-0
ఉలవలు	51-0-0	52-[illegible]-0
శెనగలు	43-0-[illegible]	50-0-0
యిప్పనలు	57-0-0	58-0-0
మిరపపరుగు	65-0-0	105-0-0
వింకసరుకు	52-0-0	63-0-0
పల్లిగడ్డ కాత్తిది	10-0-0	12-8-0
కుసుములు	50-0-0	53-0-0
నువ్వులు	83-0-0	95-0-0
ఇలాతిపలుపచిన్నది	83-0-0	88-8-0
ఇలాతికాయ చిన్నది	39-0-0	52-0-0
ఇలాతికాయపెద్దది	57-10-0	58-0-0
ఆముదాలు		71-0-0
" పంచికి		48-0-0
పెద్దకందిపప్పు	76-0-0	78-0-0
చిన్నకందిపప్పు	72-0-0	74-0-0
పెసరపప్పు	81-0-0	82-0-0
మినుపపప్పు	86-0-0	87-0-0
శనగలు	73-0-0	79-0-0
యెర్రనువ్వులు	89-0-0	90-0-0
15 శేర్ల మణుము		
ధనియాలు	10-0-0	10-8-0
ఆవాలు	11-8-0	12-0-0
మెంతులు	7-0-0	7-8-0
సోమ	8-0-0	8-8-0
12 శేర్ల మణుము		
నూనె		17-8-0
ఆముదము		17-0-0
40 శేర మణుము		
సోంపు		
పెయ్యి	150-0-0	190-0-0
బంగారం తు॥1కి రు॥		101-12-0
సేల్ టాక్సు		2-0-0
వెండి తు॥ 100కి రు॥		180-0-0
సేల్ టాక్సు		2-0-0

సికింద్రాబాదు నూనెవర్తకునికి జరిమానా

హైదరాబాద్, అక్టో 14

సికింద్రాబాదులో మూసాఖాన్ బజారు మూసవర్తకుడు శ్రీ మూసాఖాన్ భద్రయ్య, దుకాణాలు మూసివేసి వర్తకసంఘాల చట్టంలోని కార్మిక నిబంధనలను ఉల్లంఘించినందుకుగాను అతనికి రూ. 6 లు జరిమానా వేయబడింది.

నేను కాంగ్రెస్‌కు విశ్వాసపాత్రుణ్ణి

అహ్మదాబాద్‌లో బొంబాయి ముఖ్యమంత్రి ప్రసంగసూక్తులు

అహ్మదాబాద్, అక్టోబరు 15

"నేను కాంగ్రెస్‌సంస్థకు విశ్వాసపాత్రుణ్ణి. కాంగ్రెస్ వన్నవైకొలగమంటే నా పదవికి రాజీనామా యిస్తానుగాని 5 వేలు లేక 5 లక్షలమంది కోరినా వైకొలగను" అని బొంబాయిముఖ్యమంత్రి మొరార్జీదేశాయి ఉపఎన్నికల అనంతరం, మొదటిసారి తన నియోజకవర్గంలో మాట్లాడుతూ అన్నారు. "మీరు మురార్జీని ఎన్నుకోలేదు. ఒక కాంగ్రెస్ అభ్యర్థిని ఎన్నుకున్నారు. నేనంటేనిన కాంగ్రెస్ బాధ్యతమీద చేస్తాను. కాంగ్రెస్‌పద్దంటే ఒక్క తీరుమైనా నేను పదవిలో ఉండడం. మీరు హేతుకపు కోర్కెలన్నింటినీ తున్నిస్తాను. నేను రాష్ట్రపురోభివృద్ధికి కృషిచేయాలి గనుక మీరొక్కరికై కృషిచేయడం యాత్రం తగదు. నేను తప్పులుచేస్తే మీరు దిద్దగలరు కాని నేను తప్పుచేసినట్లు ముందు నన్ను ఒప్పించాలి. హక్కులకోసం అడిగేముందు బాధ్యతల్నిగుర్తించాలి లేకపోతే ప్రజాస్వామ్య పద్ధతి కష్టమయిపోతుంది" అని మొరార్జీ తన ప్రసంగంలో తెలిపారు.

పారిశ్రామిక వ్యవసాయ పాఠశాలలు

రాయిదరాబాద్, అక్టో 15

సంస్థానంలోని మూడు ఖాపా ప్రాంతాలలో మూడు పారిశ్రామిక వ్యవసాయక పాఠశాలలను తెరవడానికి హైదరాబాద్ ప్రభుత్వం నిర్ణయించింది. యివి గుల్బర్గా, కరీంనగరం, వర్ధనీలలో తెరవబడుతాయి.

ప్రకటన

యూసుఫ్ గూడ కేంపు నుండి ఒక ఆపరేషన్ ఆడక్షక్క 11-10-52 ఉదయము నుండి కనబడుటలేదు. తెలిసినవారు యీ దిగువ అడ్రసునకు తెలిపినచో వారికి తగుబహుమతి ఇవ్వబడును. కుక్క నల్లగా ఉండును. మెడక్రింద తెల్లని మచ్చ. వయస్సు 11 మాసములు. క్రింద కాళ్ళవద్ద తెల్లటి మచ్చయున్నది.

మేజర్ ఎమ్. సోహ్నా

కమాండెంటు

థర్డ్ హెచ్. యస్. ఆర్. పి.

యూసుఫ్‌గూడకేంపు, దేశంపేటపోస్టు

హైదరాబాద్ దక్కన్

కపాలకుండల

బంకిమచంద్రుని బెంగాలి నవలకు, శ్రీ త్రిపురారిభట్ల వీరరాఘవస్వామిగారి ఆంధ్రానువాదము. దేశదేశములచేరాం దిన నవల. ఆంధ్రులాబాల గోపాలము చదువదగినది. చక్కనిశైలి. ముచ్చటగు ముద్రణము. అందమగు బొమ్మలు.

వెల రూ. 1-0-0

దొరకుచోటు:-

జయా పబ్లిషర్సు,

తెనాలి.

రామ్‌గోపాల్ మిల్స్ [కవాడిగూడా] ముందర

మంగుళూరు టైల్స్‌కల

3 ఇళ్లు, 2 విశాలమైన ప్లాట్ల వేలం

దాదాపు 6017, 8426 చ. గజాల వైశాల్యంకల 2 ప్లాట్లు, రోడ్డును ఆనుకొనివున్నవి. వాటిలో 3 ఇళ్ళు ఒక కుంటుకున్నది. సినిమాహాలుకు, ఫ్యాక్టరీకి ఎంతో యోగ్యమైనది. 19 అక్టోబరు ఆదివారం ఉ. 10 గంటలకు 3 మార్లు వేలం వేయబడును.

గఫూర్ అండ్ సన్స్

(Allied) గవర్నమెంట్ ఆక్షనర్స్, ఛత్తాబజారు

వేడి ప్రారంభం

రా. 6-30 గంటలకు

ఏ ప్రేక్షకుడు పోగొట్టుకొనదలచని ఉద్రిక్తానుభూతి

ప్రకాష్ పిక్చర్స్ వారి

'బైజు-- -- బావరా'

తారాగణం:- భారత్ భూషణ్, మీనాకుమారి, సురేంద్ర, కుల్దీప్ కౌర్.

డైరక్టర్:- విజయ భట్

మ్యూజిక్: నౌషాద్. ఆర్ట్ డైరెక్షన్: కనూదేశాయి.

రోజు 2 ఆటలు. రా. 6-30, 9-30 లకు.

మేట్నీలు శుక్ర: శని. ఆదిఇతర సెలవుదినాలలో మ॥ 3-30 గంటలకు.

థియేటర్ ఆవరణలో అడ్వాన్సుబుకింగ్ రూ. 1-12-0, 2-4-0, 3-6-0 తరగతులకు మాత్రమే.

ప్రభాత్

కాచీగూడ, హైదరాబాదు.

రాజశ్రీ విడుదల